



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 261 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 11-1-2026 పేజీలు-8 | వెల: రూ. 5.00

## ఆర్థిక సాయం చేయండి


### జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతం పెంచడమే లక్ష్యం

- రాష్ట్రాలకు ఇస్తున్న వడ్డీ లేని రుణాలను గ్రాంట్లుగా మార్చాలి
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలి
- మూసీ రివర్ ఫ్రంట్‌కు ఆర్థిక చేయూతను ఇవ్వండి
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు డిప్యూటీ సీఎం భట్టి విజ్ఞప్తి

**హైదరాబాద్-జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలంటూ కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. శనివారం న్యూఢిల్లీలోని అశోకా హోటల్‌లో ప్రీ బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. బడ్జెట్ ముందస్తు సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం-రాష్ట్రాల సమన్వయం ద్వారానే ఏ దేశమైనా పురోగమిస్తుందని అన్నారు. కేంద్ర బడ్జెట్ తయారీలో రాష్ట్రాలను

-మిగతా 2 లో



## వారికి ఇష్టమున్నా లేకున్నా స్వాధీనమే

- గ్రీన్‌ల్యాండ్‌పై ట్రంప్
- లేకుంటే రష్యా లేదా చైనా దానిని ఆక్రమిస్తాయని వ్యాఖ్య

**వాషింగ్టన్**

గ్రీన్‌ల్యాండ్‌కు ఇష్టమున్నా లేకున్నా దానిపై ఏదో ఒక చర్య తీసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఒకవేళ అమెరికా ఆ పని చేయకపోతే రష్యా లేదా చైనా గ్రీన్‌ల్యాండ్‌ను ఆక్రమించుకుంటాయని చెప్పారు. ఆ దేశాలు పొరుగువారిగా ఉండడం తనకు ఇష్టం లేదని తెలిపారు. శ్వేతసౌధంలో శుక్రవారం ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రుబియో, చమురు ఎగ్జిక్యూటివ్‌లతో సమావేశమైన సందర్భంగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. తాను డెన్మార్క్‌కు పెద్ద అభిమానినని, కాబట్టి సులభమైన పద్ధతిలో ఒప్పందం కుదుర్చుకోవాలని భావిస్తున్నానని చెప్పారు. 'నేను ఒప్పందం కుదుర్చుకోవాలని అనుకుంటున్నాను. మీకు సులభమైన పద్ధతి తెలుసు. అయితే సులభమైన

-మిగతా 2 లో



## పాక్‌లోనూ హిందూ యువకుడి హత్య

- దగ్గర నుంచి రివాల్వర్‌తో కాల్చిన దుండగులు
- బదిన్ ప్రాంతంలోని రోడ్లను ఆందోళనకారుల బ్లాక్
- హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్

2 లో

## సరిహద్దుల్లో పాక్ డ్రోన్ స్మగ్లింగ్!

- సరిహద్దు సమీపంలో శనివారం కొన్ని ఆయుధాలను భద్రతా దళాలు స్వాధీనం

2 లో





## గ్లోబల్ 'ఇన్నోవేషన్ క్యాపిటల్'గా తెలంగాణ

- ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ యూనివర్సిటీ ఓ గేమ్ ఛేంజర్
- టెక్నాలజీ డిగ్రీలకే పరిమితం కావొద్దు
- దేశసేవ, ఆత్మ నిర్భరతకు ఉపయోగపడాలి
- బిట్స్ అల్యూమ్ని అసోసియేషన్ గ్లోబల్ మీట్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రాన్ని గ్లోబల్ 'ఇన్నోవేషన్ క్యాపిటల్'గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. టెక్నాలజీ కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా, దేశసేవకు, ఆత్మ నిర్భరతకు ఉపయోగపడాలని సూచించారు. శనివారం బిట్స్ పిలానీ-హైదరాబాద్ క్యాంపస్‌లో నిర్వహించిన 'బిట్స్ అల్యూమ్ని అసోసియేషన్ గ్లోబల్ మీట్ -2026'లో మంత్రి మాట్లాడారు. ఇతర దేశాల్లో ప్రయివేటు గుత్తాధిపత్యాన్ని ప్రోత్సహిస్తే, భారత్ మాత్రం ఆధార్, యూపీఐ వంటి 'డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ల ద్వారా ప్రపంచానికి దిక్సూచిగా నిలుస్తోందన్నారు. దేశంలోనే తొలిసారిగా అందుబాటులోకి తీసుకొచ్చిన ఏఐ ఆధారిత తెలంగాణ డేటా పరిశోధనలకు గొప్ప

-మిగతా 2 లో

## రేపు నింగిలోకి 'అన్వేష్ ఉపగ్రహం

- పిఎస్ఎల్‌విబిసి 62 ప్రయోగానికి సర్వం సిద్ధం
- నేడు కౌంట్ డౌన్

**సూళ్లూరుపేట జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

గత నెల డిసెంబర్‌లో ఎల్‌విఎం3బిఎం6 భారీ ప్రయోగం విజయం తర్వాత మరో విజయానికి ఇస్రో సిద్ధమవుతోంది. ఇందుకు సంబంధించి పిఎస్ఎల్‌విబిసి 62 రాకెట్ ద్వారా జనవరి 12న ఉదయం 10 గంటల 17 నిమిషాలకు అన్వేష్ (ఇఒఎస్‌బిఎన్1) ఉపగ్రహాన్ని నింగిలోకి పంపనుంది. దీంతో పాటు మరో 15 వాణిజ్య ప్రయోగాలను ఉపగ్రహాలను రోదసిలోకి ప్రవేశపెట్టనున్నారు. ఈ ప్రయోగానికి సంబంధించి ఆదివారం ఉదయం 10గంటల 17 నిమిషాలకు కౌంట్‌డౌన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇది 24 గంటల పాటు

-మిగతా 2 లో





## ప్రజారోగ్య సంరక్షణకు ప్రాధాన్యమిస్తున్నాం

- నిరంతరం నేర్చుకోవడమే అతిపెద్ద విజయరహస్యం
- ఫెలోస్ ఇండియా కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

'నేను డాక్టర్‌ను కాదు.. కానీ, సోషల్ డాక్టర్‌ను. తెలంగాణలో ప్రజల ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం. హైదరాబాద్ లో ఫెలోస్ ఇండియా కాన్ఫరెన్స్ జరగడం సంతోషం. ఆగేయాసియా దేశాల నుంచి 500 మందికిపైగా వచ్చిన యువ కార్డియాలజిస్టులందరికీ స్వాగతం. మీరంతా సక్సెస్ ఫుల్ కార్డియాలజిస్టులు. అయినా, మీ నాలెడ్జ్‌ని ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ చేసుకోవడంతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఇక్కడకొచ్చారు.

-మిగతా 2 లో




## మేం అమ్మకానికి లేం

- అమెరికా హెచ్చరికలకు బెదరం:
- యూఎస్ చెల్లింపు ఆఫర్‌లను తిరస్కరించిన గ్రీన్‌ల్యాండ్ చట్టసభ

**గ్రీన్‌ల్యాండ్**

గ్రీన్‌ల్యాండ్ ద్వీపంపై ట్రంప్ హెచ్చరికలతో ఆ దేశంలోని పార్టీలు, ప్రజలు తిరస్కరిస్తున్నారు. వూ ఆర్ నాట్ ఫర్ సేల్ (మేం అమ్మకానికి లేం) అంటూ ప్లకార్డులు, బ్యానర్లతో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. గ్రీన్‌ల్యాండ్‌లో డెన్మార్క్ నుంచి స్వాతంత్ర్యం గురించి చాలా కాలంగా చర్చ జరుగుతుండగా, మరోవైపు యూఎస్‌లో చేరడానికి తీవ్ర వ్యతిరేకతను చూపిస్తున్నాయి. ప్రస్తుత ఫ్రేమ్‌వర్క్‌ల కింద విస్తరించిన యుఎస్ సహకారానికి తాము సిద్ధంగా ఉన్నామని సూచించారు, కానీ ద్వీపం అమ్మకానికి లేదని పట్టు బడుతున్నారు. యూఎస్ చెల్లింపు ఆఫర్‌లను గ్రీన్‌ల్యాండ్ చట్టసభ సభ్యులు కూడా తోసిపుచ్చారు. డబ్బు కంటే గౌరవాన్ని నొక్కి చెప్పారు "మేం అమెరికన్లుగా ఉండాలనుకోవడం లేదు. అలాగే డేన్స్‌గా ఉండాలను కోవడం లేదు. గ్రీన్‌ల్యాండ్ వాసులుగా ఉండాలనుకుంటున్నాము" అని ప్రకటన పేర్కొంది, ద్వీపం యొక్క స్థితి గురించి నిర్ణయాలు దాని ప్రజలపై మాత్రమే ఆధారపడి ఉన్నాయని నొక్కి చెప్పింది

-మిగతా 2 లో

## ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

### మున్సిపాలిటీని మోడల్‌గా తీర్చిదిద్దుతాం

- రెవెన్యూ, హౌసింగ్ శాఖలమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- రాజకీయాలకతీతంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు
- ఏప్రిల్ నుంచి మరో విడత ఇండ్లు మంజూరు
- ఏదులాపురం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**గాంధీ చౌక్/ఖమ్మం జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీలో మంత్రి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. బారుగూడెంలో రూ.24.27 లక్షలతో, గొల్లగూడెంలో రూ.37.20 లక్షలతో, నాయుడుపేటలో రూ.44.50 లక్షలతో, నడిమితండాలో రూ.77.10 లక్షలతో, జలగం నగర్‌లో రూ.29.30 లక్షలతో, ఆటోనగర్‌లో రూ.17.20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రయినేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. అలాగే, నాయుడు పేటలో రూ.26.30 లక్షలతో చేపట్టిన

-మిగతా 2 లో






## నీటి కొట్లాలతో నష్టపోయేది తెలుగు ప్రజలే

- తెలుగు రాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పు ఎలా..?
- మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షం : ఏపీ సీఎం చంద్రబాబు

**అమరావతి:-జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజలేనని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రెండు తెలుగురాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సీఎం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రాయలసీమకు నీరందించామనటానికి పట్టిసీమ

-మిగతా 2 లో



## వారికి ఇష్టమున్నా
# లేకున్నా స్వాధీనమే

మొదటి తరువాయి



పద్ధతిలో ఒప్పందం కుదుర్చుకోలేకపోతే కఠినమైన పద్ధతిలో ఆ పని పూర్తి చేస్తాం' అని అన్నారు. కాగా రుబియోతో చర్చలు జరిపే విషయంలో చొరవ చూపుతామని గ్రీన్‌లాండ్ విదేశాంగ మంత్రి వివియన్ మాజ్‌ఫెల్డ్ చెప్పారు. 'మాకు మేముగా అమెరికాతో చర్చలు జరిపితే తప్పేముంది? డెన్మార్క్, గ్రీన్‌ల్యాండ్ దేశాలకు ఉమ్మడి విలువలు, విధానాలు ఉన్నాయి. వాటికి రెండు దేశాలు కట్టుబడి ఉన్నాయి' అని ఆమె తెలిపారు. డెన్మార్క్ విదేశాంగ మంత్రి లేకుండానే అమెరికాతో చర్చలు జరుపుతారా అని విలేకరులు ప్రశ్నించగా దానిపై మాట్లాడేందుకు ఆమె నిరాకరించారు. ఉమ్మడిగానే చర్చలు జరుగుతాయని అన్నారు. 'రాజ్య హోదా కోసం గ్రీన్‌ల్యాండ్ ప్రయత్నిస్తోంది. అందు కోసం సొంత విదేశాంగ విధానాన్ని అవలంబించాల్సిన అవసరం ఉంది. కానీ ఇంకా దానిని రూపొందిం చుకోలేదు. అప్పటి వరకూ కొన్ని చట్టాలను అనుసరించాల్సి ఉంటుంది' అని వివరించారు.

# గ్లోబల్ 'ఇన్నోవేషన్ క్యాపిటల్'గా తెలంగాణ

మొదటి తరువాయి

ఊతమిస్తోందని చెప్పారు.

త్వరలో ప్రారంభించబోయే 'తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ యూనివర్సిటీ' గేమ్ ఛేంజర్‌గా మారి, ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలవబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో 'ఇంటెలిజెన్స్ కంటే 'కో-ఆర్డినేషన్లు అత్యంత ఖరీదైనవిగా మారిపోయాయన్నారు. ఏఐ వినియోగంలో డేటా ప్రైవసీ, ఎథిక్స్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరముందన్నారు. ఆ దిశగా ఆర్ అండ్ డీపై దృష్టి సారించాలని టెక్ కంపెనీలను కోరారు. ఒకప్పుడు స్కేల్, స్పీడ్, వాల్యూయేషన్ ప్రాతిపదికన కంపెనీల సక్సెస్ రేట్ ఉండేదనీ, ఇప్పుడు ఆర్కిటెక్చర్, డేటా ఓనర్‌షిప్, డెసిషన్ స్పీడ్ వంటి అంశాలపైనే వాటి మనుగడ ఆధారపడి ఉందని చెప్పారు. రాబోయే రోజుల్లో కేవలం కోడింగ్ తెలిసిన వారి కంటే, సమస్య మూలాలను గుర్తించి పరిష్కరించగల క్రియేటివ్ థింకర్స్‌కే మార్కెట్‌లో ఉద్యోగ భద్రత ఉంటుందన్నారు. 'ఏఐ' ఫలితాలు కేవలం నగరాలకే పరిమితం కాకూడదని చెప్పారు. వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లోని గ్రామీణ సమస్యలకు పరిష్కారం చూపేలా పరిశోధనలు జరగాలన్నారు. అప్పుడే టెక్నాలజీ ఫలాలు సామాన్యులకు కూడా అందుతాయని చెప్పారు. 'తెలంగాణ రైజింగ్‌లో భాగస్వామ్యం కావాలని బిట్స్ పిలానీ పూర్వ విద్యార్థులను, యాజమాన్యాన్ని ఆయన ఆహ్వానించారు. ఏఐ, ఇన్నోవేషన్, అకాడమిక్ రీసెర్చ్ వంటి అంశాల్లో బిట్స్ పిలానీతో కలిసి పని చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో బిట్స్ అల్యూమ్ని అసోసియేషన్ చైర్‌పర్సన్ ప్రేమ్‌జైన్, మ్యాప్ మై ఇండియా ఫౌండర్ అండ్ చైర్మెన్ రాకేష్ వర్మ, బీజీఎం 2026 చైర్‌పర్సన్ అనిత తదితరులు పాల్గొన్నారు

# సరిహద్దుల్లో పాక్ డ్రోన్ స్మగ్లింగ్!

సరిహద్దు సమీపంలో శనివారం కొన్ని ఆయుధాలను భద్రతా దళాలు స్వాధీనం



**న్యూఢిల్లీ,**

జనవరి 26న గణతంత్ర దినోత్సవానికి ముందు జమ్మూలో హింస చెలరేగవచ్చని వార్తలు వచ్చిన నేపథ్యంలో సంబా జిల్లాలోని అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో శనివారం కొన్ని ఆయుధాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి.వీటిని పాకిస్థానీ డ్రోన్ చేరవేసి ఉంటుందని అధికారులు అనుమానిస్తున్నారు. పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టిన తరుణంలో ఆయుధాల స్వాధీనం జరిగింది.

# మేం అమ్మకానికి లేం

మొదటి తరువాయి

. గ్రీన్ ల్యాండ్ పట్ల తిరస్కార వైఖరిగా వారు వర్ణించిన దానిని ముగించాలని పార్టీలు వాషింగ్టన్‌ను కోరాయి. ''గ్రీన్‌ల్యాండ్ భవిష్య త్తును గ్రీన్‌ల్యాండ్‌వాసులే నిర్ణయించుకోవాలి" అని వారు పేర్కొన్నారు.




# ఆర్థిక సాయం చేయండి

మొదటి తరువాయి

భాగస్వామ్యం చేయడం ముఖ్యమైన చొరవ అని చెప్పారు. ఇది సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తుందన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశం (వికసిత్ భారత్) లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని ఆయన అభినందించారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తాము తెలంగాణ రైజింగ్-2047 విజన్‌ను ఆవిష్కరించామని గుర్తు చేశారు. దీని ద్వారా తెలంగాణను ప్రస్తుతం ఉన్న 200 బిలియన్ డాలర్ల నుంచి 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రయత్నిస్తున్నామని వివరించారు. తద్వారా దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని చెప్పారు.




**సర్‌చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలి**

ప్రస్తుతం సెస్‌లు, సర్‌చార్జీల వాటా కేంద్ర పన్ను రాబడిలో 20 శాతానికి చేరిందని భట్టి విక్రమార్క అన్నారు. దీనివల్ల 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్ను బదిలీని సిఫారసు చేసినప్పటికీ రాష్ట్రాలకు కేవలం 30 శాతం మాత్రమే అందుతోందని చెప్పారు. దాదాపు రూ1.55 లక్షల కోట్ల సర్‌చార్జీలను మౌలిక సదుపాయాల నిధికి మళ్లించాలనీ, లేదంటే వాటిని ప్రాథమిక పన్ను రేట్లలో కలిపి రాష్ట్రాలకు వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని కోరారు.

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు సంబంధించి త్వరగా నిర్ణయం తీసుకుని అనుమతులివ్వాలని సూచించారు. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటును ప్రకటించాలని కోరారు. మిగిలిన జిల్లాల్లో కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో విమానాశ్రయాలను మంజూరు చేయాలని చెప్పారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం రూ14,100 కోట్లు, రేడియల్ రోడ్ల కోసం రూ45 వేల కోట్లు, హైదరాబాద్ మురుగునీటి పారుదల ప్రణాళిక కోసం రూ17,212 కోట్లు కేటాయించాలని అన్నారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో తమ అభ్యర్థనలను సానుకూలంగా పరిశీలించాలని కోరారు.

## ప్రజారోగ్య సంరక్షణకు
# ప్రాధాన్యమిస్తున్నాం

మొదటి తరువాయి

నిరంతరం నేర్చుకోవడమే అతిపెద్ద విజయ రహస్యం. కొత్త విషయాలను తెలుసుకోవడం, నైపుణ్యాన్ని పెంచుకోవడం మానేస్తే కెరీర్‌కు ముగింపు పలికినట్లే' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం హోటల్ హెచ్‌ఐసీసీలో ఫెలోస్ ఇండియా కాన్ఫరెన్స్‌లో సీఎం పాల్గొని మాట్లాడారు. ఈ కాన్ఫరెన్స్ హైదరాబాద్ లో జరగడం ఎంతో గర్వకారణమన్నారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్ కేర్ అనుబంధ రంగాలలో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతున్న తీరును వివరించారు. డాక్టర్లు సమాజంలో ఒక ప్రత్యేక గ్రూపునకు చెందినవారనీ, ప్రాణాలు కాపాడుతారని మేం బలంగా నమ్ముతామని చెప్పారు. మనుషుల పట్ల, సమాజం పట్ల బాధ్యతను ఎప్పటికీ మరచిపోవద్దని డాక్టర్లకు సూచించారు. ప్రజల ప్రయోజనాల కోసం తమ ప్రభుత్వ పాలసీని మెరుగుపరచడానికి వైద్యులతో కలిసి పనిచేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని ప్రకటించారు. విజ్ఞానం, సాంకేతికత ప్రపంచాన్ని చాలా వేగంగా మారుస్తున్నాయనీ, క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇతర సాంకేతికతలతో ఆరోగ్య సంరక్షణ హై టెక్నాలజీతో ముడిపడి ముందుకెళ్తున్నదని చెప్పారు. ఈ మధ్య కాలంలో గుండె జబ్బులతో చాలా మంది చనిపోతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఆర్ ద్వారా చాలా మంది ప్రాణాలను కాపాడొచ్చనీ, దానిపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని కోరారు. గుండె జబ్బులను నివారించే మిషన్‌లో మనమందరం భాగస్వాములం అవుదామన్నారు. ఆరోగ్య సంరక్షణలో మన దేశం వరల్డ్ బెస్ట్ అవ్వాలనీ, ప్రతి ఒక్కరూ ఉత్తమ వైద్యుడుగా ఎదిగేందుకు ప్రయత్నించాలని ఆకాంక్షించారు.

## ప్రజల అభ్యున్నతికి
# ప్రభుత్వం కృషి

మొదటి తరువాయి

కమ్యూనిటీ హాల్ పునరుద్ధరణ పనులను, మహబూబాబాద్ క్రాస్ రోడ్డు జంక్షన్ వద్ద రూ.7.40 లక్షలతో నిర్మించనున్న బస్ షెల్టర్ నిర్మాణ పనులకు, రూ.24.30 లక్షలతో చేపట్టిన మహబూబాబాద్ క్రాస్ రోడ్డు జంక్షన్ అభివృద్ధి నిర్మాణ పనులకూ మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత పాలకులకు పేదలకు ఇండ్లు అందించాలనే ఆలోచన రాలేదని, ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు. రాబోయే మూడు విడతల్లో రాజకీయాలకతీతంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని తెలిపారు. ఇండ్ల లబ్దిదారులకు ప్రతి సోమవారం ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు. ఇంటి స్థలాలు లేని నిరుపేదలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు ఎక్కడ అందుబాటులో ఉన్నా పారదర్శకంగా పంపిణీ చేస్తామని తెలిపారు. ఏప్రిల్ నెల నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లో ఏదులపురం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ఏడాదిలో మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. మున్నేరు భారీ వరదల నేపథ్యంలో ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడ్డారని, వర్షాకాలం నాటికి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మిస్తామన్నారు. పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ హరినాథ్ బాబు, ఆర్అండ్‌డీ ఎస్ఈ యాకోబు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నీటి కొట్లాలతో నష్టపోయేది తెలుగు ప్రజలే

మొదటి తరువాయి

ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగానే ఉద్యానరంగం అభివృద్ధి చెందిందన్నారు. పూర్తిచేయకుండా 2020లోనే నిలిపివేసిన రాయలసీమ లిఫ్ట్‌తో స్వార్థరాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం మట్టిపనులు చేసి రూ.900 కోట్లు బిల్లులు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని, నీటి విషయంలో రాజీపడేది లేదని మరోసారి స్పష్టం చేశారు.జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి దుష్ప్రచారం చేయరని చంద్రబాబు అన్నారు. సింధు నాగరకత ఎలా వచ్చిందో అతను తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. దేశ రాజధాని ఢిల్లీ సహా ప్రధాన నగరాలు ఎక్కువగా నదీ తీరాల వెంబడి ఉండబట్టే అభివృద్ధి చెందాయని తెలిపారు. లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలూ నదీతీర ప్రాంతాల్లోనే ఉన్నాయని వివరించారు. నదీ గర్భానికి.. నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు బుద్ధి చెప్పినా రాజధానిపై విషం చిమ్మటం మానట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే రెండేండ్లలో రాష్ట్రంలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. నీటిని సద్వినియోగ చేసుకుంటున్నాం కాబట్టే రాయలసీమలో హార్టికల్చర్ అభివృద్ధి చెందిం దన్నారు. దేశంలోనే ఉద్యాన రంగంలో మొదటి స్థానంలో ఉన్నాం.. రానున్న పదేళ్లలో ప్రపంచం లోనే నెంబర్ వన్ స్థానానికి వెళ్తామని పేర్కొన్నారు.

# రేపు నింగిలోకి 'అన్వేష్ ఉపగ్రహం

మొదటి తరువాయి

కొనసాగిన అనంతరం సోమవారం పిఎస్ఎల్వి బిసి 62 రాకెట్ నింగిలోకి ప్రయోగిస్తారు. శ్రీహరికోటలోని ఇంటిగ్రేషన్ ఫెసిలిటీ భవనం (పిఐఎఫ్)లో రాకెట్ అనుసంధానం కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ ప్రయోగంలో 1,485 కేజీల బరువు ఉన్న అన్వేష్ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. ఇది అత్యంత కీలకమైన ఉపగ్రహం. ఇప్పటివరకు భారత రక్షణ వ్యవస్థకు మూడో నేత్రంలా పనిచేసే భూ పరిశీలన ఉపగ్రహాలను అనేకం ఇస్రో అంతరిక్షంలోకి పంపింది. భూ పరిశీలన చేసిన తర్వాత సమాచారాన్ని భూమికి చేరవేసే ప్రక్రియను దృష్టిలో ఉంచుకొని ఈ ఉపగ్రహానికి అన్వేష్ అనే నామకరణం చేశారు. ఈ ఉపగ్రహం సైనిక అవసరాల నిఘా నిమిత్తం భూమికి 600 కిలోమీటర్ల ఎత్తులో పరిభ్రమిస్తూ సమాచారాన్ని భూతలంలోని కంట్రోల్ సెంటర్‌కు చేరవేస్తుంది. ఈ ప్రయోగంలో స్పానిష్‌కు చెందిన స్టార్టప్ ఆర్బిటల్ పారడైజ్ భాగస్వామ్యంతో నిర్మించిన 25 కేజీల బరువు గల క్రిస్టల్ ఇనిషియల్ డెమానిస్ట్రేటర్ (కెఐడి) క్యాప్సూల్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షించనున్నారు.


**శ్రీవారి సేవలో ఇస్రో చైర్మన్ నారాయణన్ చెంగాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు**

ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ నెల 12న పిఎస్ఎల్వి-సి62 రాకెట్ ద్వారా గగనతలంలోకి పంపనున్న ఇఒఎస్-ఎన్1 విజయవంతం కావాలని ఉపగ్రహ నమూనాను శ్రీవారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగనాయకుల మండపంలో రాకెట్ నమూనాలకు, ఇస్రో చైర్మన్ నారాయణన్, శాస్త్రవేత్తలకు వేదపండితులు ఆశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు ఇస్రో చైర్మన్‌ను పట్టువస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాదిలో ఇదే మొదటి ప్రయోగమని, పిఎస్ఎల్వి సి 62 రాకెట్ ద్వారా భూ పరిశీలన కోసం ఇఒఎస్-చీ1 ఉపగ్రహంతో పాటూ వివిధ దేశాలకు చెందిన ఎనిమిది మైక్రో శాటిలైట్‌లను కూడా ప్రయోగిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం శ్రీచెంగాలమ్మ పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## పాక్‌లోనూ హిందూ
# యువకుడి హత్య

- దగ్గర నుంచి రివాల్వర్‌తో కాల్చిన దుండగులు
- బదిన్ ప్రాంతంలోని రోడ్లను ఆందోళనకారుల బ్లాక్
- హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్





**న్యూడీల్లి**

ఒక పక్క బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులతో ఆందోళన వ్యక్తమవుతుంటే.. ఇప్పుడు పాకిస్తాన్ లో కూడా హిందువును కాల్చి చంపారు. గతవారం పాకిస్తాన్ లో కైలాష్ కోహ్లి (25) అనే యువకుడిని దుండగులు అతి సమీపంనుంచి కాల్చి చంపారు. ఈ ఘటన పాకిస్తాన్లోని, సింధ్ ప్రావిన్స్, బదిన్ జిల్లా తల్హార్ తహసిల్ పరిధిలో జనవరి 4న జరిగింది. పోలీసులు, మీడియా కథనం ప్రకారం.. హిందువైన కైలాష్ స్థానికంగా వ్యవసాయం చేస్తూ ఉండేవాడు.అతడు సామాజిక ఉద్యమాల్లో చురుగ్గా ఉండేవాడు. అక్కడి హిందువులపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ.. గళమెత్తేవాడు. దీంతో అతడికి స్థానిక నాయకుడిగా గుర్తింపు ఉంది. ఈ క్రమంలోనే అతడిని ఈ నెల 4న గుర్తు తెలియని వ్యక్తులు అతి సమీపం నుంచి కాల్చి చంపారు. బుల్లెట్లు అతడి ఛాతీలో దిగడంతో కైలాష్ అక్కడికక్కడే మరణించాడు. అతడి హత్య జరిగినప్పటి నుంచి అక్కడి హిందువుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఇటీవల మరింత ఉధృతంగా ఆందోళన చేస్తున్నారు. బదిన్ ప్రాంతంలోని రోడ్లను ఆందోళనకారుల బ్లాక్ చేశారు. కైలాష్ మృతికి న్యాయం చేయాలని, హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. వరుసగా రెండు రోజులనుంచి నిరసనలు కొనసాగుతున్నాయిజస్టిస్ ఫర్ కైలాష్ అంటూ నినదిస్తున్నారు.కొంతకాలంగా హిందువులు తీవ్ర భయంతో, అభద్రతా భావంతో బతుకుతున్నట్లు తెలిపారు. బలవంతపు మత మార్పిడులు, వేధింపులు, అత్యాచారాలు వంటివి ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. తమకు న్యాయం కావాలని, భద్రత కల్పించాలని కోరుతున్నారు. ఈ మేరకు పాక్ లోని మైనారిటీ హక్కుల సంస్థ చైర్మన్ శివ కచ్చి స్పందించారు. హిందువులపై దాడుల్ని ఖండిస్తున్నట్లు తెలిపారు.

# సగర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**కల్వకుర్తి,జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సగర సమాజం రాజకీయంగా బలోపేతమవ్వాలనే సంకల్పంతో కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్‌లో గల సగర సంఘం భవనంలో శనివారం సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి కల్వకుర్తి మండల అధ్యక్షులు వావిలాల సురేష్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర సగర కార్యనిర్వాహక కార్యదర్శి పడకంటి వివేకానంద సగర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివేకానంద సగర మాట్లాడుతూ "సగర సమాజం చైతన్యవంతంగా మారాలి. రాజకీయంగా ఎదగడం ద్వారానే సామాజిక, ఆర్థిక బలోపేతం సాధ్యమవుతుంది. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు సగరులను గుర్తించి సీట్లు కేటాయించాలి. సూర్యవంశ క్షత్రియుల వారసులుగా ప్రాచీన చరిత్ర కలిగినప్పటికీ, సామాజిక--ఆర్థికంగా వెనుకబడిన స్థితిలో ఉన్న సగరుల సమస్యలు రాజకీయ శక్తి ద్వారానే పరిష్కారమవుతాయి. అందరూ ఐక్యంగా పోరాడి



సగరుల సత్తా చాటాలి" అని పిలుపునిచ్చారు. మండల పరిధిలోని యంగంపల్లి, వేపూర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులను సగర సంఘం ఘనంగా శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేసింది. తరువాత విశిష్ట అతిథులుగా జిల్లా కోశాధికారి పడకంటి రాజు, ముఖ్య సలహాదారులు వావిలాల భీమయ్య, కల్వకుర్తి మండల గౌరవ అధ్యక్షులు శేగూరి దుర్గయ్య, పట్టణ అధ్యక్షులు రొట్టె రాజు పాల్గొని, సగరుల చేతుల మీదుగా కల్వకుర్తి సగర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం నాయకులు, గ్రామాల సంఘం సభ్యులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలిగేడు ఉపసర్పంచ్ నరేష్ కుమార్‌కు ఘన సన్మానం

**ఎలిగేడు,జనవరి 09 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మండల కేంద్రంలోని వాల్మీకి సేవా సంఘం భవనం ఆవరణలో ఎలిగేడు ఉపసర్పంచ్ ముంజం నరేష్ కుమార్‌ను ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాల్మీకి బోయ సంఘం అధ్యక్షుడు గుడుగుల మహేందర్ మరియు కుల సంఘ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గుడుగుల మహేందర్ మాట్లాడుతూ "వాల్మీకి బోయ కులస్తులు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం కావడానికి మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి" అని తెలిపారు. తరువాత ఉపసర్పంచ్ ముంజం నరేష్ కుమార్ మాట్లాడుతూ "నా గెలుపుకు సహకరించిన వాల్మీకి బోయ కులస్తులకు, గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు. ప్రజలకు ఏ ఆపద



వచ్చినా నా వంతు సహాయ సహకారం అందిస్తాను. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు గారి అండదండలతో గ్రామానికి మౌలిక సదుపాయాలు అందేలా కృషి చేస్తాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు వాల్మీకి బోయ సేవా సంఘం అధ్యక్షులు ముత్కల మల్లేశం, భోగే శ్రీనివాస్, భూకాల శ్రీకాంత్, ముంజం మల్లయ్య, బలంతుల రాజేశం, గుజ్జుల శ్రీనివాస్, గుజ్జుల సది, భూకాల సాయి, బలంతుల సందీప్, బలంతుల రోహిత్, కుడుదుల రాజు, బలంతుల తిరుపతి, గుజ్జుల రాకేష్, నంబయ్య, సప్పుల సురేష్, బలంతుల భూమయ్య, ముంజం తిరుపతి, కేంగార్ల శంకర్, ముత్కల లింగమూర్తి, సప్పుల హరీష్ తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు అండగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు

**కడ్తాల్,జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ సందడి నరేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా కడ్తాల బస్టాండ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ ఫాస్ట్ మల్టిపుల్ చైర్మన్ సందడి నరేందర్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జి. చెన్న కిషన్ రెడ్డి తో కలిసి లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ జి. మహేందర్ కుమార్ రెడ్డి కేక్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ మహేందర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ "అంతర్జాతీయ లయన్స్ క్లబ్ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మీల్స్ అండ్ వీల్స్ అన్నదాన కార్యక్రమాన్ని ఆమనగల్లు లయన్స్ క్లబ్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది.




జిల్లాలోనే 92 క్లబ్‌లు ఈ అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాయి. అన్నదానానికి అర్హత ఆకలి మాత్రమే. రోడ్డు మార్గాన వెళ్లేవారికి, బస్టాండ్‌లో ఉన్న ప్రయాణికులకు ఈ అన్నదాన ప్రసాదాలు ఎంతో దోహదపడతాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో 450 మందికి అన్నదానం చేసినట్లు పిఆర్ఓ పాషా తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ మల్టిపుల్ చైర్మన్ సందడి నరేందర్ రెడ్డి, పి.డి.జి. చెన్న కిషన్ రెడ్డి, జిల్లా క్యాబినెట్ కార్యదర్శి తాళ్ల అంజయ్య, జోన్ చైర్మన్ జూలూరు లింగయ్య, క్లబ్ అధ్యక్షులు లయన్ కే. గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శి గంప శ్రీను, జిల్లా చైర్మన్లు జూలూరి రమేష్, కసిరెడ్డి రామిరెడ్డి, కండె సత్యం, మాజీ అధ్యక్షులు పసుల లక్ష్మరెడ్డి, సభ్యులు జహంగీర్ అలీ, చేకూరి వెంకటేష్, బిచ్చా నాయక్, పిప్పళ్ళ వెంకటేష్, బూదే రాజేందర్, లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు ఎంగలి బాలకృష్ణ, గుజ్జరి నరసింహ, గంప వెంకటేష్, విఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో రామకోటి గీతా యజ్ఞం

**యాచారం , జనవరి 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :** రామనామ జపం అత్యంత శక్తివంతమైనదని, దీనివల్ల సకల శుభాలు కలుగుతాయని లి శివారెడ్డి అన్నారు యాచారం మండలం నక్కర్త హనుమాన్ దేవాలయం వద్ద చైర్మన్ కలకొండ బీరప్ప శ్రీరామ కోటి గీత యజ్ఞం లిక్కి శివ రెడ్డి ధర్మపత్ని విజయలక్ష్మ ఆధ్వర్యంలో104 యజ్ఞం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ ఉప సర్పంచ్ దెందీ . మధుకర్ రెడ్డి వార్డు సభ్యులు , విశ్రాంతి







ఉపాధ్యాయులు బొగ్గుల పాపిరెడ్డి , మాజీ ఉపసర్పంచ్ సిందం కృష్ణ , మాజీ ఎంపిటిసి మొటే శ్రీశైలం మాజీ సర్పంచ్ ఎరుకల బాలరాజు గౌడ్ దేవాలయ కమిటీ సభ్యులు మహిళలు గీత భక్త బృందం గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# పెద్దపులి నాగారం గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ




**మహేశ్వరం,జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో మాజీ సర్పంచ్ కావలి దశరథ ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం కిచ్చన్న గారి లక్ష్మరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించబడింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ -- "ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల పాలిట దైవం. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల విద్యుత్, 500 రూపాయల గ్యాస్, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం వంటి పథకాల ద్వారా పేదవారికి న్యాయం జరుగుతోంది. పేదల సంక్షమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తోంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు గణపురం రాజు, మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి సిద్ధులు గౌడ్, కుండే ఈశ్వరయ్య, బాబ్జాన్ ఖాన్, అన్వర్ ఖాన్తో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# డబిల్ గుడా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**మహేశ్వరం జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం డబిల్ గుడా గ్రామంలో గ్రామ సర్పంచ్ బుగ్గని యాదమ్మ--యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డబిల్ గుడా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ -- "క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువతను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచవచ్చు. మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలలో ఈ తరహా క్రీడా కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు యాదిష్, రాష్ట్ర గిరిజన మోర్చా నాయకులు దేశ్యా నాయక్, కిసాన్ మోర్చా నాయకులు కాసాని వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్, మండల ప్రధాన కార్యదర్శి ఉపేందర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్స్, విబి రామ్ జీ చట్టం, విత్తన

## విద్యుత్ సవరణ బిల్లుల రద్దు డిమాండ్

**మిర్యాలగూడ,జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** లేబర్ కోడ్స్, విబి రామ్ జీ చట్టం, జాతీయ విత్తన మరియు విద్యుత్ సవరణ బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జీపు ఆధ్వర్యంలో ఈరోజు మిర్యాలగూడ మండలం భాగ్యగోప సముద్రం తండాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా రైతు



సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పోలేపల్లి గోవిందరెడ్డి, కోట్ల శ్రీనివాసరెడ్డి, భాగ్యగోప సముద్రం తండా సర్పంచ్ సరస్వతితో పాటు నాయకులు శాఖ కార్యదర్శి రవి, హుష్య మోహన్, సైదా తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ "రైతులు, కార్మికులు, పేదల ప్రయోజనాలను దెబ్బతీసే ఈ బిల్లులు, కోడ్స్ రద్దు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం. ప్రజల హక్కులను కాపాడటమే మా లక్ష్యం" అని స్పష్టం చేశారు.

# అధికారుల నిర్లక్ష్యంతో కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందులు



**బాలాపూర్ జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని బడంగ్‌పేట్ డివిజన్‌లో ఎస్ఎన్‌డీపీ, ట్రంక్ లైన్ అస్తవ్యస్త నిర్మాణం కారణంగా డ్రైనేజీ ప్రవాహం ఆగిపోవడంతో భీష్మ నగర్, సాయి నగర్, సాయి గోకుల్ నగర్, సాయి కృష్ణ ఎన్క్లేవ్, నవయుగ కాలనీ, గండారెడ్డి కాలనీతో పాటు బడంగ్‌పేట్ గ్రామ దోబిగాట్ ప్రాంతం మొత్తం మురుగు నీటితో నిండిపోయింది. ఈ మురికి నీరు నిల్వ ఉండటంతో దోమల విపరీత పెరుగుదల, డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాల ముప్పు తీవ్రంగా పెరిగింది. రాత్రివేళల్లో ప్రజలు ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొంది. పిల్లలు, వృద్ధులు తీవ్ర అనారోగ్య భయంతో వణికిపోతున్నారు. ఈ దుర్భర పరిస్థితిని స్వయంగా పరిశీలించేందుకు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ -- 'మురుగు నీటితో పాటు దోమల బెడద ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది. అధికారులు ఇప్పటికైనా స్పందించకపోతే కాలనీ వాసులతో కలిసి మురుగు నీరు పోకుండా అడ్డుగా పెట్టిన అడ్డంకులను తొలగిస్తాం. ప్రజల ఆరోగ్యంపై కనీస శ్రద్ధ లేకుండా వ్యవహరిస్తున్న అధికారుల నిర్లక్ష్యం తీవ్రంగా తప్పు. తక్షణమే డ్రైనేజీ నీరు ప్రవాహంలోకి రావడం, ఫాగింగ్ నిర్వహించడం, యాంటీ లార్వా చర్యలు చేపట్టడం ద్వారా సమస్యను పరిష్కరించాలి" అని డిమాండ్ చేశారు. అదేవిధంగా, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పూర్తి నిర్లక్ష్యం వహించారని మండిపడ్డారు. ప్రజలు కట్టిన పన్నులతో కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన ట్రంక్ లైన్ ఉపయోగానికి లేకపోవడం ఘోర వైఫల్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే ప్రజలతో కలిసి ఉద్యమం తప్పదు" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నడికుడ యాదగిరి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లా రెడ్డి, బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణా రెడ్డి, మాజీ కార్పొరేటర్ రమాదేవి శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు జగదీశ్వర్ రాజు, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు రావుల మల్లేష్, మురళీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సైదులు, రేసు నరసింహ రెడ్డి, సామ సుధాకర్ రెడ్డి, లోకం, కుంటి భాస్కర్, బంగారు సురేష్, దేశపాక జగన్, బంగారు రాహుల్, జి. మల్లేష్, ప్రవీణ్ గౌడ్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా ప్రజలకు జాగ్రత్తలు సూచించిన మేడిపల్లి పోలీసులు




**మేడిపల్లి,జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలుగు ప్రజలు ఎంతో ఇష్టంగా చేసుకునే సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ సొంత ఊర్లకు బయలుదేరుతుంటారు. ఈ సమయంలో ఖాళీగా ఉన్న ఇళ్లను దొంగలు సువర్ణావకాశంగా భావించి దొంగతనాలకు పాల్పడుతున్నారని మేడిపల్లి పోలీస్‌స్టేషన్ సీఐ ఆర్. గోవర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'జనాలకు ప్రత్యేక సమాచారం అందించేందుకు ఆటోలలో సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేసి మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రతి కాలనీలో ప్రచారం చేస్తున్నాము. ఊర్లకు వెళ్లే వారు తప్పనిసరిగా విలువైన వస్తువులను తమ వెంట తీసుకెళ్లాలి. లేకపోతే బ్యాంకు లాకర్లలో భద్రపరచాలి. ఊర్లకు బయలుదేరేటప్పుడు పక్కింటి వారికి సమాచారం ఇవ్వాలి. సీసీ కెమెరాలు ఉన్న వారు అవి సరిగా పనిచేస్తున్నాయో లేదో చెక్ చేసుకోవాలి. అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 100 నంబర్‌కు కాల్ చేయాలి" అని సూచించారు. సంక్రాంతి సందర్భంగా ప్రజలు జాగ్రత్తలు పాటిస్తే దొంగతనాలను నివారించవచ్చని ఆయన స్పష్టం చేశారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ అందజేత




**కడ్తాల్, జనవరి 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)** కడ్తాల్ మండల కేంద్రంలో చోరికి గురైన మొబైల్ ఫోన్స్ పోలీసులు పట్టుకున్నారు. వరంగల్ కు చెందిన వ్యక్తి జగదీశ్వర్ చారి పిరమిడ్ లో ధ్యాన సంబరాలకు వచ్చినప్పుడు ఫోన్ పోయింది. స్పందన అనే యువతి శ్రీశైలం వెళ్తుండగా మధ్య మార్గంలో ఫోన్ మిస్ అయింది. కడ్తాల్ గ్రామానికి చెందిన శేఖర్ ఫోను షాప్ లోనే గుర్తుతెలియని వ్యక్తి చోరికి పాల్పడ్డాడు. బాధితులు అదే రోజు కడ్తాల్ పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేశారు. సెయిర్ పోర్టల్ లో దరఖాస్తులు అప్లోడ్ చేసి పోగొట్టుకున్న ఫోను లు తిరిగి శనివారం బాధితులకు అందించడం జరిగిందని సిఐ గంగాధర్ తెలిపారు. బాధితులకు ఫోన్లు ట్రేస్ చేసి అందించిన క్రైమ్ కానిస్టేబుల్ రామకోటిని పోలీసు అధికారులు అభినందించారు.

## అభయాంజనేయస్వామి జాతర పోస్టర్ ఆవిష్కరణ



**అడవిదేవులపల్లి,జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామంలో అభయాంజనేయ స్వామి వారి ఐదో వార్షికోత్సవ జాతర పోస్టర్‌ను సినీ నటుడు కూరాకుల రవీంద్రనాథ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సుర ప్రసాద్, మొలకచర్ల గ్రామ సర్పంచ్ మునిగారు, ఆర్ఎంపీ డాక్టర్ ఉల్లెందుల వెంకటేశ్వర్లు, వెచ్చాల శ్రీను తదితరులు పాల్గొన్నారు. జాతరలో భాగంగా అట్టహాసంగా తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ఎద్దుల పందాలు నిర్వహించనున్నారు. గెలుపొందిన ఎద్దుల జతలకు ఆరు బహుమతులు ప్రకటించారు. మొదటి బహుమతిగా ఇరవై వేల రూపాయలు అడవిదేవులపల్లి సర్పంచ్ కూరాకుల చినరామయ్య అందించగా, రెండో బహుమతిగా పదహారు వేల రూపాయలు వడ్డేంగుంట విజయ్ గౌడ్ అందించారు. మూడో బహుమతిగా పద్నాలుగు వేల రూపాయలు పిల్లి కోటయ్య, నాలుగో బహుమతిగా పన్నెండు వేల రూపాయలు ఉల్లెందుల వెంకటేశ్వర్లు, ఐదో బహుమతిగా పది వేల రూపాయలు అడవిదేవులపల్లి సర్పంచ్ కూరాకుల చినరామయ్య, ఆరో బహుమతిగా ఎనిమిది వేల రూపాయలు వడ్డేంగుంట విజయ్ అందజేయనున్నారు. ఈ బహుమతులను దాతలు స్వయంగా విజేతలకు అందజేయనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ జాతరను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## డిండి పోలీస్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు

### -నో హెల్మెట్ నో పెట్రోల్.





**దేవరకొండ జనవరి 10.(నీలగిరి ఎక్స్ ప్రెస్).** నల్లగొండ జిల్లా,డిండి మండల కేంద్రంలో జిల్లా ఎస్.పి. శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ సూచనల మేరకు దేవరకొండ డి ఎస్ పి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు డిండి హైవే పైనేషనల్ రోడ్ సేఫ్ ను డిండి ఎస్ఐ సిహెచ్ బాలకృష్ణ మరియు స్టాప్ మరియు గ్రామస్తులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా డిఎస్పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు రోడ్డు రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు కృషి చేయాలని మరియు ప్రతి ఒక్కరు హెల్మెంట్ ధరించాలని లేకపోతే పెట్రోల్ బంకులలో పెట్రోల్ లభించదని ప్రతి వాహనా దారుడు హెల్మెట్ విధిగా ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ పి శ్రీనివాసరావు ,ఎస్సై సిహెచ్ బాలకృష్ణ , సీనియర్ కానిస్టేబుల్ హుస్సేన్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ డిండి మండల అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, డిండి మండల గ్రామాల సర్పంచులు ,పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



**దేవరకొండ జనవరి 10.(నీలగిరి ఎక్స్ ప్రెస్).** యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని డి.ఎస్.పి శ్రీనివాస్ అన్నారు. శనివారం డిండి మండల పరిధిలోని డాక్య తండా గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు . ఈ సందర్భంగాడి.ఎస్.పి మాట్లాడుతూ యువత మద్యానికి,డ్రగ్స్ కు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ చదువులో క్రీడల్లో రాణించాలని సూచించారు క్రీడలు మా ఉల్లాసాన్నికలిగిస్తాయని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఎస్సై బాలకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వరరావు, డాక్యతండ సర్పంచ్ వడత్యా శీను, ఉప సర్పంచ్ లక్ష్మ రామ్, వివిధ గ్రామాల సర్పంచులు శంకర్, కిషన్,రమేష్, వార్డు మెంబర్లు శివ హనుమంతు,శ్రీను, ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడను కొత్త జిల్లాగా చేయాలని జిల్లా సాధన సమితి డిమాండ్



**మిర్యాలగూడ,జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న జిల్లాల పునర్వ్యవస్థీకరణలో మిర్యాలగూడకు ప్రాధాన్యత ఇచ్చి కొత్త జిల్లాగా ఏర్పాటు చేయాలని జిల్లా సాధన సమితి స్టీరింగ్ సభ్యులు, సామాజికవేత్త డాక్టర్ రాజు, మారం శ్రీనివాస్, మాలోత్ దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం మిర్యాలగూడలోని అమరవీరుల స్తూపం వద్ద జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, జిల్లాల ఏర్పాటు ప్రక్రియలో మిర్యాలగూడ జిల్లా చేయాల్సి ఉన్నప్పటికీ రాజకీయ కారణాల వల్ల అడ్డుకుపోయిందని తెలిపారు. గతంలో జరిగిన తప్పిదాలను సవరించి, అన్ని వనరులు, అర్హతలు కలిగిన మిర్యాలగూడను జిల్లాగా చేయాలని కోరారు. జిల్లా సాధన కోసం గతంలో మిర్యాలగూడ, నాగార్జునసాగర్, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో వివిధ రూపాల్లో ఆందోళనలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఉద్యమ సమయంలో రాజకీయ పార్టీల నాయకులు మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు కోసం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లా సాధన ఉద్యమానికి పూర్తి మద్దతు, సంఘీభావం తెలుపుతున్నట్లు సీపీఐ సూర్యాపేట కార్యవర్గ సభ్యులు, బిసి సంక్షమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూలిపాల ధనుంజయ నాయుడు తెలిపారు. జిల్లా సాధన కోసం జరిగే ఉద్యమాల్లో పాల్గొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా సాధన సమితి నాయకులు రాపోలు పరమేష్, ఖాజా హామీదొద్దిన్, అస్లాం, రంగా శ్రీనివాస్, యాదగిరి, మట్టయ్య, నానిక్య నాయక్, మక్లా నాయక్, జయరాజు, చంద్రశేఖర్, తిరుపతయ్య, పరికే భరత్, కామరాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## నవాబుపేట ప్రీమియం క్రికెట్ లీగ్




**హుస్నాబాద్ నియోజకవర్గం, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో ప్రీమియం క్రికెట్ లీగ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 9వ వార్డు సభ్యురాలు బోయిని వెంకటమ్మ, బాల గణేష్ బీసీ కాలనీ యువ క్రీడాకారులకు నూతన జెర్సీలు బహుకరించారు. జెర్సీలను స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ పృధ్వీధర్ గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రజిత రాజు, ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకుడు బోయిని ప్రశాంత్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, క్రికెట్ ఆర్గనైజర్లు, యువకులు పాల్గొన్నారు. క్రీడల ద్వారా యువతలో ఐక్యత, క్రమశిక్షణ పెంపొందుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# బి.ఎ.ఎం డిగ్రీ కళాశాలలో ఆవోపా ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీ

**షాద్‌నగర్,జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** షాద్‌నగర్ ఆవోపా ఆధ్వర్యంలో శ్రీ బి.ఎ.ఎం డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. విద్యార్థుల సృజనాత్మకతను ప్రతిబింబించే ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు రంగురంగుల ముగ్గులతో కళాశాల ఆవరణను అలంకరించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా రూ.2000, రెండవ బహుమతిగా రూ.1500, మూడవ బహుమతిగా రూ.1000లను ఫరూక్‌నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎలుకుర్తి నారాయణ గుప్త అందజేశారు. ఆవోపా షాద్‌నగర్ అధ్యక్షులు ఎలుకుర్తి నాగరాజు మాట్లాడుతూ -- "ఇలాంటి కార్యక్రమాల ద్వారానే విద్యార్థుల ప్రతిభకు పట్టం కడతాం. యువతలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో షాద్‌నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మలిపెద్ది శ్రీనివాసులు, కార్యదర్శి పోలా శశిధర్, ఆవోపా






కార్యదర్శి శివకార్తీక్, జిల్లా అధ్యక్షులు తాటి రామచంద్రుడు, మహిళా అధ్యక్షులు పెండ్యాల నీరజ, వాసవి క్లబ్ అధ్యక్షులు గుంత సత్యనారాయణ, కార్యదర్శి యశ్వంత్, మాజీ కౌన్సిలర్ నంద కిషోర్, మెంబర్షిప్ కమిటీ జిల్లా చైర్మన్ మలిపెద్ది శ్రీనివాస్, ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా కోశాధికారి నీల రవీందర్, మరియు అనేక మంది నాయకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు. అలాగే కళాశాల అధ్యాపక బృందం మనివర్ధన్ రెడ్డి, రమేష్, మల్లికార్జున్, విజయ్ కుమార్, శ్రీకాంత్, రాజు, వెంకట్ రెడ్డి, మచ్చేందర్, సంగీత, దివ్యతో పాటు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం



**ఆమనగల్లు, జనవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం ఆమనగల్లు పుర కమిషనర్ శంకర్ నాయక్ కు కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీ పరిధి 15వ వార్డు ప్రతిభ నగర్ కాలనీలో అండర్ డ్రైనేజీ లేకపోవడంతో మురుగు నీళ్లు రోడ్డుపైకి వచ్చి,కాలనీ ప్రజలు సమస్యలతో బాధపడుతున్నారని, పందులు, దోమలతో, ఇబ్బందులు పడుతూ, గతంలో డ్రైనేజీ పైప్ లైన్ సగం వరకే వేసి వదిలేశారు. అసంపూర్తిగా ఉన్నా అండర్ డ్రై నేజీ,వీధి దీపాలు, మంచి నీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ కాలనీ వాసులతో మున్సిపల్ కార్యాలయం లో కమిషనర్ ను కలవడం జరిగింది. స్పందించిన మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ సమస్యను పరిష్కరిస్తానని కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవ్వారి శివలింగం, కుమార్ గౌడ్, గౌస్, శివ,నిరంజన్, వెంకటేష్, ఈశ్వరయ్య, సురేష్ బాబు, రాజేందర్ బాలకృష్ణ,మహేష్, పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## సంక్రాంతి సందర్భంగా పోలీసుల సూచనలు

**షాద్‌నగర్ జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు తమ స్వస్థలాలకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో ఖాళీగా ఉండే నివాస గృహాల్లో దొంగతనాలు, ఆస్తి సంబంధిత నేరాలు జరగకుండా నివారించేందుకు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ప్రజలకు భద్రతా సూచనలు జారీ చేసింది. పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు షాద్‌నగర్ సీఐ విజయ్‌కుమార్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన

**పేర్కొన్న సూచనలు:**

ఇల్లు వదిలి వెళ్లే ముందు తలుపులు, కిటికీలు, గ్రిల్లులు అన్నింటిని బలమైన తాళాలతో సురక్షితంగా తాళం వేయాలి. నగదు, బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలి. ప్రధాన ద్వారం వద్ద తెరలను ఉపయోగించి తాళాలు బయటికి కనిపించకుండా చూడాలి.




ఆటోమేటిక్ టైమర్లను ఉపయోగించి లైట్లు వెలిగేలా చేసి ఇల్లు ఖాళీగా లేదన్న భావన కలిగించాలి. పండుగ సెలవుల సమయంలో ఇల్లు ఖాళీగా ఉండకుండా సమీప బంధువులు లేదా మిత్రులను ఇంట్లో ఉండమని కోరాలి. విశ్వసనీయమైన పొరుగువారికి సమాచారం ఇచ్చి, గైర్హాజరీలో ఇంటిపై నిఘా ఉంచమని అభ్యర్థించాలి. అపార్ట్మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలలో నివసించే వారు భద్రతా సిబ్బంది లేదా వెల్ఫేర్ అసోసియేషన్లను అప్రమత్తం చేయాలి. ప్రయాణ ప్రణాళికలు లేదా ఇంట్లో లేనన్న వివరాలను సోషల్ మీడియాలో పంచుకోవద్దని సూచించారు. భద్రతా సిబ్బంది తమ ప్రాంతంలోకి ప్రవేశించే అనుమానాస్పద వ్యక్తుల వివరాలను విచారించి గుర్తింపు ధృవీకరించాలి. హాస్టల్ వార్డెన్లు, లాడ్జ్ యజమానులు అనుమతి లేని వ్యక్తులను తాత్కాలికంగానైనా ఉండనివ్వకూడదు. సీసీటీవీ కెమెరాలు, అలారం వ్యవస్థలు సరిగా పనిచేస్తున్నాయో లేదో నిర్ధారించుకోవాలి. వాహనాలను వెలుతురు ఉన్న భద్రమైన ప్రదేశాల్లోనే పార్క్ చేయాలని సూచించారు. ఏవైనా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నేడు మహేశ్వరం మండలంలో విద్యుత్ అంతరాయం



**మహేశ్వరం,జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో 220 కె.వి ఫ్యాబ్ సిటీలో జరుగుతున్న మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మహేశ్వరం ఏఈ చక్రపాణి తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుండి రెండు గంటల వరకు మంఖల్ ఇండస్ట్రియల్ ఏరియా, ఫ్యాబ్ సిటీ ఇండస్ట్రియల్ ఏరియా, ప్లాస్టిక్ పార్క్, చిర్పల్, రెన్యు సిస్, వెస్ట్ కోస్ట్, ప్రీమియం, అమెజాన్, సుజెన్ మెడికేర్ ఇండస్ట్రియల్ ఏరియాలతో పాటు ప్రజయ్, ఇమామ్ గూడ, మంఖాల్ మరియు హర్షగూడ గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని సహనంతో స్వీకరించి సహకరించాలని ఏఈ చక్రపాణి విజ్ఞప్తి చేశారు.

# సమస్యలు తెలుసుకునేందుకే బస్తీ బాట

**- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



**ఆమనగల్లు, జనవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలను తెలుసుకునేందుకే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బస్తీబాట నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన ఆమనగల్లు పట్టణంలో 13వ వార్డు వార్డుల్లో బస్తీబాట నిర్వహించారు. అనంతరం ఆయన కాలనీలో తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీధి దీపాలు, మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ, మౌలిక వసతులపై ప్రజలుఅయనకు సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సంక్షమమే లక్ష్యంగా గతంలో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ భవిష్యత్తులో కూడా ఆమనగల్లు అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు ఇలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని ఆరోపించారు. మున్సిపాలిటీలో అభివృద్ధి జరగాలంటే బీ ఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బీ ఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. అనంతరం అసంపూర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ ను సందర్శించారు. కార్యక్రమంలో పత్య నాయక్, రఘు, బాలస్వామి,వెంకటయ్య, తిరుమల,సుభాష్, రాజు, వెంకటేష్,శివకుమార్, సైదులు గౌడ్, జగన్, రమేష్, యాదయ్య, ప్రసాద్,కిరణ్, గణేష్, రంజిత్, యాదగిరి, శ్రీరాములు , ముజాహిద్, ఖాజా,అజ్జు, కుర్షిత్ బేగం, అమృతమ్మ, భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా కార్మిక కర్షక పోరు యాత్ర ప్రారంభం

**వెల్దండ,జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా చేపట్టిన ఉద్యమంలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో శనివారం కార్మిక కర్షక పోరు యాత్ర ఘనంగా ప్రారంభమైంది. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు వెల్దండలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి యాత్రకు శ్రీకారం చుట్టారు. అనంతరం కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"గత 11 సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ఆదానీ, అంబానీ వంటి పెద్ద పెట్టుబడిదారులకు 16 లక్షల కోట్ల రూపాయల ప్రజా సంపదను దోచిపెట్టింది. కార్మికుల హక్కులను కాలరాసే విధంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చింది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చి, బీవీ జీ రాంజీ పథకాన్ని ప్రవేశపెట్టి వందరోజుల పనికి వ్యవసాయ కార్మికులను దూరం చేసింది. 2025 విద్యుత్ సవరణ చట్టం ద్వారా ప్రజలకు లభించే సబ్సిడీలను తొలగించే




ప్రయత్నం జరుగుతోంది" అని విమర్శించారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే పాత పద్ధతిలోనే ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని, కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 19 వరకు గ్రామ గ్రామాన క్షేత్రస్థాయిలో బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, అదే రోజు నాగర్‌కర్నూల్‌లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. నరసింహ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సి. బాల్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సి. ఆంజనేయులు, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. శ్రీనివాసులు, అమాలి యూనియన్ నాయకులు అంజనేయులు, వెంకటేష్, డివైఎఫ్ఐ నాయకులు శ్రీనివాసులు, గిరిజన సంఘం జిల్లా నాయకులు లక్పతి, శివలీల, మెర్లిన్, స్వప్న, తిరుపతయ్య, యాదయ్య, ప్రభాకర్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి చరిత్ర సదస్సులో వనపర్తి ఖ్యాతి ప్రతిష్టలు

**పలుస శంకర్ గౌడ్, భైరోజు చంద్ర శేఖర్, డా. భైరోజు శ్యాం సుందర్‌కు ఘన సన్మానం**



**వనపర్తి,జనవరి 10( నీలగిరి ఎక్స ప్రెస్ ):** కొత్త తెలంగాణ చరిత్ర బృందం ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి "పునర్దశనం చరిత్ర సదస్సు" ఘనంగా జరిగింది. ఈ సదస్సులో పాల్గొని పత్రసమర్పణ చేసిన వనపర్తి వాసులు పలుస శంకర్ గౌడ్, భైరోజు చంద్ర శేఖర్, డా. భైరోజు శ్యాం సుందర్‌లను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సెషన్లలో సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ ఒక సెషన్ సదస్సును సమర్థవంతంగా నిర్వహించారు. భైరోజు చంద్ర శేఖర్ "కలువకోలు గ్రామ చరిత్ర శిల్ప సంపద" అనే అంశంపై ప్రసంగించగా, డా. భైరోజు శ్యాం సుందర్ "వనపర్తి జిల్లా తూముకుంట గ్రామ చరిత్ర వైవిధ్య శిల్ప సంపద" అంశంపై ప్రసంగించారు. వారి ప్రసంగాలు సదస్సులో పాల్గొన్న మేధావులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ వారసత్వ శాఖ సంచాలకులు డా. కూతాడి అర్జున్ రావు, సినీ గేయకవి డా. సుద్దాల అశోక్ తేజ, ప్రఖ్యాత చరిత్రకారులు డా. బండి మురళీధర్ రెడ్డి, కుర్రా జితేంద్ర బాబు, మణికొండ వేద కుమార్, డా. సంగనభట్ల నరసయ్య, డా. శ్రీ రామోజు హరగోపాల్, డా. జయధీర్ తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు. వనపర్తి వాసులు చరిత్ర పరిశోధన రంగంలో చేస్తున్న కృషిని వారు ఈ సందర్భంగా ప్రశంసించారు.

# మున్సిపల్ ఎన్నికలకు ముమ్మర ఏర్పాట్లు



**ఆమనగల్లు, జనవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలకు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీకి జరగబోయే రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ సెంటర్ బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ పాఠశాలను మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు. చేయనున్న ఏర్పాట్లను ఆయన పర్యవేక్షంచారు. పాఠశాల ప్రిన్సిపాల్ వెంకన్న, ఇన్చార్జి మేనేజర్ ఆంజనేయులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

**-- సుల్తాన్‌పూర్‌లో క్రికెట్ టోర్నమెంట్**





**ఎలిగేడు,జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో యువతను ప్రోత్సహించే లక్ష్యంతో గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ కవ్వం పెల్లి బాపయ్య మాట్లాడుతూ -- "యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి. క్రీడల ద్వారా స్నేహభావం, క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ పెంపొందుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పోటీలు యువతను మరింత ఉత్సాహపరుస్తాయి" అని పేర్కొన్నారు. గ్రామానికి చెందిన యువత ఆరు క్రికెట్ జట్లు పాల్గొని ఉత్సాహభరితంగా పోటీపడుతున్నాయి. గ్రామంలోని ఐకేపీ సెంటర్ మైదానంలో ఈ క్రీడా పోటీలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ రమేష్ రావు, వార్డ్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొని యువతను ప్రోత్సహించారు.

# సిపిఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపు





**నాగర్‌కర్నూల్,జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మణ చారి భవన్‌లో ఏఐటీయూసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశానికి బండి లక్ష్మపతి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ --
"భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి వందేళ్ళ పూర్తి చేసుకుంది. స్వాతంత్ర్యం కోసం తొలుత గర్జించిన ఏకైక పార్టీగా సిపిఐ చరిత్రలో నిలిచింది. బ్రిటిష్ వారి నుండి విముక్తి కోసం రాజుతో రాజీలేని పోరాటాలు చేసింది. కాన్పూర్, మీరట్, పెషావర్ కుట్ర కేసులతో నాయకులను జైల్లో నిర్బంధించినా, పార్టీ వెనకడుగు వేయలేదు. తెలంగాణ సాయుధ పోరాటంలో 4,000 మంది ప్రాణత్యాగాలతో 3 లక్షల గ్రామాలకు విముక్తి, 10 లక్షల ఎకరాల భూమి పంచిన ఘన చరిత్ర సిపిఐకే దక్కింది" అని గుర్తుచేశారు. అదేవిధంగా ఆయన పేర్కొంటూ -- "సిపిఐ శత జయంతి ఉత్సవాలు కాన్పూర్‌లో 2024 డిసెంబర్ 26న ప్రారంభమై ఉత్సాహపూరితంగా కొనసాగుతున్నాయి. ఖమ్మం నగరంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు 45 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ సభను విజయవంతం చేయడం ప్రతి కార్మికుడు, రైతు, విద్యార్థి, మహిళ, యువజనుల బాధ్యత. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక--రైతు వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమాలు నిర్మించాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపాగ శ్రీనివాసులు, భాస్కర్, రామస్వామి, రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీచెరువు తండాలో రోడ్డు ఇరువైపుల పరిశుభ్రత



**హుస్నాబాద్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అక్కన్నపేట్ మండలం మళ్ళీచెరువు తండాలో రోడ్డుకు ఇరువైపుల చెట్లను తొలగించి పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేందర్ నాయక్, మల్చూరు తండా సర్పంచ్, ఉప సర్పంచ్ విఠల్, వార్డు సభ్యులు, తండ పెద్దలు పాల్గొన్నారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం రహదారి ఇరువైపుల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ స్థానిక నాయకత్వం ముందడుగు వేసింది.

# ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులకు ఘన స్వాగతం





**అమ్రాబాద్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన అచ్చంపేట ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్ డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ దంపతులకు హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలుకుతూ నల్లమల ముద్దుబిడ్డకు నీరాజనం అర్పించారు.

# సరిహద్దుల్లో చైనా మహిళ అరెస్ట్

**అక్రమంగా ప్రవేశించేందుకు యత్నం**

**న్యూఢిల్లీ జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు యత్నించిన ఓ చైనా మహిళ అరెస్ట్ అయ్యారు. ఆమెను ఉత్తర్‌ప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ జిల్లా ఇండో-నేపాల్ సరిహద్దు ప్రాంతంలో సశస్త్ర సీమా బల్ బలగాలు అదుపులోకి తీసుకున్నాయని ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. సదరు మహిళల వద్ద ఉన్న డాక్యుమెంట్ల ఆధారంగా ఆమె పేరు హువాజియా జీ అని, ఆమెను చైనా దేశీయురాలిగా గుర్తించినట్టు నౌతన్వా స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు.

# మహిళా అధికారులపై మీడియాలో వచ్చిన వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నా

**- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



**నల్లగొండ, జనవరి 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):** గత రెండు మూడు రోజులు గా మహిళా అధికారులపై సోషల్ మీడియా మరియు రెండు- మూడు ఛానల్ లో రాయడం నల్లగొండ జిల్లా అధికారులు మరియు మంత్రి అని రాయటం తీవ్రంగా ఖండిస్తున్నానని అధికారుల బదిలీ కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి తప్ప ఏ మంత్రికి ఉండదని తాను మంత్రి అయిన తర్వాత నలుగురు కలెక్టర్లు మారారని అది కేవలం ముఖ్యమంత్రి నిర్ణయమేనని అట్టి బదిలీల సమాచారం మంత్రులకు ఉండదని బాగా కష్టపడే వారికి 24 గంటల డ్యూటీలో నిమగ్నమవుతున్న వారిని అందులో భాగంగానే కలెక్టర్లు బదిలీ అయ్యారని బదిలీపై వెళ్లి ఇతర జిల్లాలో జాయిన్ అయిన తర్వాత తప్పుడు వార్తలు రాయడం సరైంది కాదని పత్రికా మిత్రులు రాసే ప్రతి విషయం ప్రజలకు చేరుతుందని మీరు రాసిన తప్పుడు ప్రచారాల వల్ల అధికారుల కుటుంబాలు ఇబ్బంది పడవలసిన పరిస్థితి వస్తదని ప్రతి ఆడపడుచు తన సోదరీమణీ లా భావించి వార్తలు రాసేటప్పుడు ఆలోచించి రాయాలని రేటింగ్ల కోసమో, లైక్ ల కోసమో మహిళా అధికారులను ఇబ్బందులకు గురి చేయవద్దని తప్పుడు రాతలు రాసే వారి పైన, ప్రచారం చేసే వారి పైన చట్టారీత్యా చర్యలు తప్పవని తెలిపారు.

# ఆర్వీ లిటిల్ కిడ్స్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**ఎలిగేడు,జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండల కేంద్రంలోని ఆర్వీ లిటిల్ కిడ్స్ పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. బాలికలు రంగురంగుల ముగ్గులు వేసి, విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొనడంతో పాఠశాల ఆవరణ పండుగ శోభను సంతరించుకుంది. అనంతరం భోగి మంటల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్. మూర్తి మాట్లాడుతూ – "భారతదేశం సంస్కృతి, సంప్రదాయాల నిలయం. ఆధునికత పేరుతో కనుమరుగవుతున్న ఆచారాలను చిన్నతనంలోనే పిల్లలకు పరిచయం చేయడం మా ఉద్దేశ్యం. విద్యతో పాటు సాంప్రదాయాలను అలవర్చడమే పాఠశాల లక్ష్యం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ--విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి సంబరాలను విజయవంతం చేశారు.

# మనం సాధిస్తున్నప్రగతి ఇదేనా ?





పరిణామక్రమంలోభాగంగా ప్రకృతితో సహజీవనం నుండి యాంత్రికజీవనం వరకు,మానవత్వం నుండి స్వార్థం వరకు,దావఖానలు లేని కాలంనుండి అవి లేకుంటే మనిషి బ్రతకలేని పరిస్థితి వరకు,మానవజీవితం సగటున వందనుండి అరవై ఏళ్ళవరకు,ఉమ్మడి కుటుంబాలనుండి వ్యష్టి కుటుంబాలవరకు పరిణితి చెందుతూ,నేటి ఈ సమాజంలో దారిద్ర్యరేఖకు దిగువునున్న వారిసంఖ్య క్రమంగా పెరుగుతూ,శాస్త్ర,సాంకేతికరంగాలలో అభివృద్ధి శరవేగంతో పరుగులుపెడుతునప్పటికి పేదవాడి కడుపును మాత్రం నింపలేకపోతున్నదన్నది నిజం.ప్రస్తుతసమాజంలో ధనవంతుడు ఇంకా ధనవంతుడు అవుతున్నాడే తప్పా ! పేదవాడుమాత్రం ఆ అదృష్టాన్ని నోచుకోలేక మరిన్ని ఇబ్బందులకు గురవుతున్నాడన్నది ముమ్మాటికీ వాస్తవం. అత్యధికశాతం ప్రజలు వ్యవసాయరంగంపై ఆధారపడి,ఎలాంటి కృత్రిమ రసాయనిక ఎరువులు వాడకుండా ఆహారపంటలనే పండిస్తూ ఎంతో ఆరోగ్యాంగా ఉండేవారు.కానీ నేడు సాధిస్తున్న ప్రగతిలోభాగంగా వివిధ కార్పొరేటుసంస్థలు వ్యవసాయంపైన వ్యాపారంచేయడం మెదలుపెట్టి అధికలాభాలను పొందడానికి,చల్లని బహుళ అంతస్తుల భవనాలను నిర్మించి,వివిధరకాల పద్ధతులతో కూలీలనుపయోగించుకుంటూ అన్నిరకాల ఆహారపదార్థాలను పండిస్తూ, అధికధరలకు అమ్ముతున్నారు. ప్రస్తుతపరిస్థితులలో గ్రామాలలోనున్న సన్నకారు రైతులుకూడా వారికున్న ఒకటిరెండు ఎకరాలలో ఆహారపంటలను గాకుండా వాణిజ్యపంటలు పండించడానికే ఎక్కువ మక్కువ చూపుతున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.అయినప్పటికీ వారికీ లాభాలురాకపోగా నష్టాలఊబిలో చిక్కుకోని రైతులు ఆత్మహత్యలకు పాల్పడిన సందర్భాలను వివిధ మధ్యమాలలో అప్పుడప్పుడు చూస్తూనే ఉంటాము.దీనికిగల కారణాలెన్నో ఉన్నప్పటికి.ప్రస్తుత పరిస్థితులలో ఒకరైతు పంటపండించాలంటే ఎంతోఖర్చుతో కూడుకొని ఉంటుంది గతంలో వలే పాడిపశువులు కనుమరుగైపోయి,వివిధ యంత్రాల సహాయంతో నేలను చదునుచేసి,రసాయనాలతో కూడిన విత్తనాలను అధికధరతో విక్రయించి,అధిక దిగుబడి నిమిత్తం క్రిమి రసాయనిక ఎరువులు,మందులు వాడి పంటను పండించడం జరుగుతుంది.చివరికి అతివృష్టి,అనావృష్టి జరగకపోతే ఎంతోకొంత పంట దిగుబడి వచ్చినప్పటికీ దానికి సరైన గిట్టుబాటు ధర దొరకకపోవడం,పల్లెలలో సన్నకారు రైతులు మెదటి నుండి ఆర్థిక వెసులుబాటుకై దళారులపై ఆధారపడి,అధిక వడ్డీలకు అప్పులుజేసి చివరికి అప్పుల ఊబిలో చిక్కుకుపోయి నానవస్థలు పడటం జరుగుతుంది. ఇదిలా ఉంటే మార్కెట్ లలో లభించే ఆకుకూరలు, కూరగాయలు, పలురకాల ఆహారపంటలను వివిధ రసాయనికమందులు వాడి పండించడం మూలంగా అందులోని నాణ్యత, పోషకారం కోల్పోయి,వివిధ అనారోగ్య పరిస్థితులకు ఊతమిస్తుందనడంలో ఎలాంటి అవాస్తవం లేదు.చివరికి పలురకాల పండ్లను సైతం కాయలుగా ఉన్నపుడే కోసి,నిగనిగలాడే తాజారంగు రావడానికి,పండ్లుగా మారడానికి కార్బైడ్ లాంటి పదార్థాలను వాడి మార్కెట్ లోకి తెస్తే,విక్రయదారులు వాటిని తిని వివిధరోగాల బారినపడి ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. గతంలో ఎలాంటి ఆధునాతనమైన వైద్యసౌకర్యాలు లేనప్పుడు సగటు మానవుడు వంద ఏండ్లకుపైగా జీవించేవారు.కానీ నేటి శాస్త్ర, సాంకేతికాభివృద్ధిలో ఎన్నో వైద్యాలయాలు వెలసిన బీపి,షుగర్,గుండే సంబంధిత రోగాలు మరియు క్యాన్సర్ లాంటి వ్యాధులతో జనాలు కిక్కిరిసిపోయి అర్ధాయుష్షుకే పరిమితమవుతున్నారంటే కారణం అది నేడు మనం సాధిస్తున్న ప్రగతియేనని చెప్పకతప్పని పరిస్థితి. పెద్దపెద్ద నగరాలు,పట్టణాలకు చెందిన పెద్దపెద్ద వ్యాపారస్తులు పల్లెలకు వచ్చి వ్యవసాయ భూములను కొని లేదా కాంట్రాక్టు పద్దతిలో కూలీల సహాయంతో ఆహారపంటలను పండించి వ్యాపారాలు చేస్తూ లాభాలను గడిస్తుంటే,వాటిని పండించే రైతులు నగరాలకు,పట్టణాలకు వలసలు వెళ్ళి,పొట్టకూటికై వ్యవసాయేతరపనులు చేసుకుంటూ అధిక డబ్బువెచ్చించి పండ్లు,కూరగాయలు,ఆహారధాన్యాలు కొనడం జరుగుతుంది.కేవలం ఆహారపదార్థాలే గాకుండా పాలు,నీళ్ళు,నూనెలు అన్ని కల్తీమయమై చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారనడంలో ఎలాంటి ఆశ్చర్యం అక్కర్లేదు.పాతికవయస్సు రాగానే విభిన్న వ్యాధులతో బాధపడే పరిస్థితులు దాపురించాయిప్పుడు.దానికితోడు ధ్వని కాలుష్యం,వాయుకాలుష్యం,జల కాలుష్యాలతో పాటు ప్లాస్టిక్ వినియోగం,పాలిథీన్ కవర్స్ వాడకం ఎక్కువైంది.దేశంలో అభివృద్ధి అనే నెపంతో అటవీ వినాశనానికి దారితీయడం, తయారీరంగంలో ముందుకుసాగడానికి ఎన్నో కంపెనీలకు అవకాశాలిచ్చి గ్లోబల్ వార్మింగ్ కు కారకులవుతున్నారన్నది వాస్తవం.వీటన్నింటి దృష్ట్యా రాబోయేతరాల జీవనగమనం ప్రశ్నార్థకమవుతుందేమోనన్న భయం వెంటాడకమానదు. మానవ సంబంధాలు క్రమంగా కనుమరుగవుతున్నాయి.మనుషులు యాంత్రిక జీవనానికి అలవాటుపడి ప్రేమ,వాత్సల్యం,అనురాగం అనే మాటలకు అర్ధాలు తెలియకుండా తయారవుతున్నారు.మానవ సంబంధాలకంటే ఆర్థిక పరమైన సంబంధాలకే ఎక్కువ ప్రాధాన్యతనివ్వడం జరుగుతుంది.చివరికి నేరుగా పలుకరింపులే కరువై సామజికమాధ్యమాలను వాడటం జరుగుతుంది. పాలక వర్గానికొస్తే “మసిపూసి మారేడుకాయ చేసేటట్లుగా” గద్దెనెక్కేదాక ఎన్నో కట్టుకథలు చెప్పి,తీరా గద్దెనెక్కాగా కథలుగానే మార్చే తంతు కొనసాగుతుంది.నిమ్న వర్గాలకు,దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజలను కాపాడవలసిన ప్రభుత్వాలు లెక్కలకే పరిమితమై ఆచరణలో అంతగా ప్రాధాన్యతనివ్వకపోగా అధికార,ప్రతిపక్ష పార్టీలు ఒకరిపైమరొకరు భూతులు తిట్టుకుంటూ కక్ష్యసాధింపు చర్యలకు ప్రాధాన్యతనిస్తూ,గోడమీద పిల్లిలా వ్యవరిస్తూ నూతనపోకడకు దారితిస్తున్నారు. ఇదిలా ఉంటే గతంలో భారతదేశానికి సంస్కృతీ,సాంప్రదాయాలలో విశిష్ట స్థానం ఉండేది.కట్టు,బొట్టు,అలంకరణ,ఆచారవ్యవహారాలు,సాంప్రదాయాలుండేవి.కానీ కాలక్రమేణా మార్పులొచ్చాయి.ఉదాహరణకు పాశ్చాత్త దేశ స్త్రీలు మనదేశాన్ని సందర్శించి నేతన్న నేచిన చీరలను ధరించి భారతీయ స్త్రీ లా తయారై సంబరపడుతుంటే,మనవాళ్ళు ఇచ్చే ప్రాధాన్యత క్రమంగా తగ్గుతు పాశ్చాత్తవస్త్రాలను ధరించడానికి మక్కువ చూపుతున్నారు.అందరు అలా గాకపోయిన ఎక్కువశాతంలో అలా ఉన్నారన్నది వాస్తవం.

ఏ దేశానికైనా అభివృద్ధి అనేది అవసరమే కానీ అది సామాన్యమానవుని పురోగతికి దోహదపడాలి.మనం తలపెట్టే అభివృద్ధి కార్యక్రమం వలన ఏవైనా నష్టాలువాటిల్లుతున్నట్లైతే వాటిని అరికట్టడానికి ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది.కానీ దేశంలో ఎన్నో సమస్యలతో ప్రజానీకం అష్టకష్టాలు పడుతున్నారు.వారి గురించి ఆలోచించే నాయకులు కరువవుతున్నారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అట్టడుగు,పేద ప్రజానీకం గురించి ఆలోచించి పలు అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి,పారదర్శకంగా అమలుపరిచి వారి సుస్థిర అభివృద్ధికి పాటుపడుతూ,భవిష్యత్ తరాలకు భరోసానిచ్చే కార్యక్రమాలకు పూనుకుంటూ, మార్గదర్శకంగా ఉండాలని,అలాగే సమస్త మానవాళిలో గల మార్పులను అవగతం చేసుకోవాలని కోరుకుందాం.

**వ్యాసకర్త**

డా.పోలం సైదులు,
తిరుమలగిరి,వంగూర్ మండలం,
9441930361.



# నల్లమల్ల ఆణిముత్యం బల్మూరు విద్యార్థి ప్రతిభ





**అమ్రాబాద్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కామారెడ్డిలో జరిగిన రాష్ట్రస్థాయి బాల విజ్ఞాన ప్రదర్శనలో బల్మూరు పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ విద్యార్థి ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికైంది. గైడ్ ఉపాధ్యాయుడు హరియా మార్గదర్శకత్వంలో 9వ తరగతి విద్యార్థి పి. కిరణ్ కుమార్ సౌరశక్తితో పనిచేసే కలుపు తొలగించే యంత్రాన్ని (ఎలక్ట్రికల్ వీడర్) రూపొందించాడు. సుస్థిర వ్యవసాయం విభాగంలో జిల్లా స్థాయి ప్రదర్శనలో ప్రథమ స్థానంలో నిలవడంతో రాష్ట్రస్థాయికి ఎంపికైన ఈ ప్రాజెక్టు, మూడు రోజులపాటు జరిగిన ప్రదర్శనలో న్యాయనిర్ణేతలను ఆకట్టుకుంది.వసతి గృహ వార్డెన్ ఆలేటి కృష్ణయ్య ప్రత్యేకంగా ప్రోత్సహించగా, కామారెడ్డి ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థి బంగారు పతాకం, ప్రశంస పత్రం, జ్ఞాపికను అందుకున్నారు.

# ఘనంగా ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ





**అమ్రాబాద్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నాగర్‌కర్నూల్ జిల్లా రంగాపూర్ శ్రీ ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల జాతర వాల్ పోస్టర్లను ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డా. అనురాధ (సీబీఎం ట్రస్ట్ చైర్‌పర్సన్) కూడా పాల్గొన్నారు. జనవరి 15 నుండి 22 వరకు జరిగే బ్రహ్మోత్సవాల పోస్టర్లను విడుదల చేసిన అనంతరం ఆలయ సిబ్బంది ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకుడు శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పీఆర్‌టీయూ క్యాలండర్ ఆవిష్కరణ




**పెద్దపల్లి, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

పీఆర్‌టీయూ 2026 నూతన సంవత్సరం క్యాలండర్‌ను మండల విద్యాధికారి సురేందర్ కుమార్ ఆవిష్కరించారు. పెద్దపల్లి బాలురుల ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో క్యాలండర్లు విడుదల చేసి సంఘం నాయకులు, ఉపాధ్యాయులకు అందజేశారు.ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు మెతుకు తిరుపతి, ప్రధాన కార్యదర్శి లక్కర్సు రాములు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చిలువేరు సదాశివ, నీలం నరేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓల్లే శ్రీనివాస్, సీనియర్ నాయకులు కాసార్ల శ్రీనివాస్, యం. ఫనీందర్‌తో పాటు సభ్యులు లక్ష్మణ్, కనకయ్య, కల్పన, సంధ్య, కవిత, ప్రసన్న, డేబోరారాణి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం

**కరీంనగర్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కరీంనగర్ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను క్యాంపు కార్యాలయంలో కలిశారు.ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి గత టిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో 40 లక్షల రూపాయలు కేటాయించగా, ఆ నిధులతో 90 శాతం పనులు పూర్తయ్యాయని, ఇంకా పది



లక్షల రూపాయలు అవసరమని వినతి పత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన కమలాకర్ అవసరమైన నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నగర బిఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మహబూబ్నగర్ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు నీలం మొండయ్య, ప్రధాన కార్యదర్శి సంపత్, ఉపాధ్యక్షులు కుమార్, వెంకటేశం, సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ సంక్రాంతి ముగ్గుల పోటీలు విజయవంతం చేయాలి



**పెద్దపల్లి రూరల్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళల్లో ఉత్సాహాన్ని నింపేందుకు పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. జిల్లా చైర్మన్ దాసరి ఉష పర్యవేక్షణలో జనవరి 11న ఉదయం 11 గంటలకు శాంతినగర్ గీతాంజలి, సింధూర ఐటీఐ కళాశాల మైదానంలో పోటీలు జరగనున్నాయి. జేఏసీ నాయకులు మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా మహిళల ప్రతిభను ప్రోత్సహించడానికి, సంప్రదాయాలను నిలబెట్టడానికి ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళా పాల్గొని సంక్రాంతి లక్ష్మని ఆహ్వానించే విధంగా తమ ప్రతిభను ప్రదర్శించాలని కోరారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు, పాల్గొన్న వారందరికీ ఆకర్షణీయమైన బహుమతులు అందజేయనున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో జేఏసీ వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్, మహిళా కన్వీనర్ సిరవేణి స్వప్న, కన్వీనర్ బొల్లం భూమేష్‌తో పాటు సలేంద్ర కొమరయ్య, కన్న రమేష్, నర్ల అంజయ్య, ఆసరి రాజయ్య, గంధం శేఖర్, సాగంటి కొండయ్య, సాగంటి లక్ష్మణ్, కోమల్ల ఓదేలు, ఆవుల లక్ష్మయ్య, అబ్దుల్ మాలిక్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడిగా విజయ్ నియామకం



**పెద్దపల్లి, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

పెద్దపల్లి మండలం కనగర్తి గ్రామానికి చెందిన పర్స విజయ్ కుమార్‌ను ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడిగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కమిటీని ఏర్పాటు చేశారు. తన నియామకానికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, ఎమ్మెల్యే విజయ రమణారావు మరియు నాయకులకు విజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. విజయ్ కుమార్ నియామకంపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## "బంపర్ లక్కీ డ్రా" పేరుతో మోసం




**గంగాధర, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలో మదీనా మటన్ సెంటర్ నిర్వాహకుడు మహమ్మద్ సాదుల్లా "బంపర్ లక్కీ డ్రా" పేరుతో ప్రజలను మోసం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. 100 రూపాయలు చెల్లించి కూపన్ కొనుగోలు చేస్తే లక్కీ డ్రాలో మొదటి బహుమతిగా కారు, రెండో బహుమతిగా మేక, మూడో బహుమతిగా రిఫ్రిజిరేటర్ ఇస్తామని చెప్పి అమాయకుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నాడని పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు గంగాధర ఎస్సై వంశీకృష్ణ వెల్లడించారు.

## సీనియర్ జర్నలిస్టు, రంగస్థల నటుడు ఫజుల్ రహమాన్ మృతి



**హుస్నాబాద్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

హుస్నాబాద్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టు, రంగస్థల నటుడు మహ్మద్ ఫజుల్ రహమాన్ అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం కన్నుమూశారు. ఆయన మరణం పట్ల స్థానిక కళాకారులు, సాహితీ వర్గాలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశాయి. టివి, రేడియో జానపద గాయకుడు గడిపె మల్లేశ్ మాట్లాడుతూ ఫజుల్ రహమాన్ నాట్యరత్న రజనీశ్రీ బృందంలో పౌరాణిక నాటకాల్లో అనేక పాత్రలు పోషించి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని గుర్తుచేశారు. ఆయన మరణం హుస్నాబాద్ కళారంగానికి తీరని లోటు అని అన్నారు. ఫజుల్ రహమాన్ మృతి పట్ల వరుకోలు కళాచందర్, పిట్టల తిరుపతి, గజ్జేల కనకయ్య, నన్నే అజయ్ కుమార్, తిప్పర్తి శ్రీనివాసులు, బోయిని సంపత్, జాల ఆగయ్య, దేవర కనకయ్య, శ్రీదాస్యం లక్ష్మయ్య, పార్నంది రవిందర్, నాథమునుల రామారావు, కస్పోజు సంజీవచారి, నారోజు చంద్రమౌళి, వలువోజు జగదీశ్వరాచారి, బత్తుల చంద్రమౌళి, ఎర్రమరాజు దేవరాజు, ఖాత ఎలీషా, బస్వపత్రి లక్ష్మయ్య, తాండూరి సురేష్, చిట్టి దేవేందర్ రెడ్డి, పిట్టల మధు, తూర్పాటి మహేందర్, దుడ్డేల సమ్మయ్య, గొల్లపల్లి వినోద్, బొనగిరి శ్రీకాంత్, గద్ద సంపత్, మంద రవిందర్ తదితరులు ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఫజుల్ రహమాన్ మరణం హుస్నాబాద్ కళాకారుల వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.

## కేంద్ర ప్రభుత్వ విధానాలపై సిఐటియు పోరు యాత్ర



**అమ్రాబాద్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తాలో సిఐటియు ఆధ్వర్యంలో పోరు యాత్ర సమావేశం జరిగింది. వెల్దండ మండల కేంద్రం నుండి ప్రారంభమైన ఈ యాత్రలో కార్మికులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని ఆరోపించారు. లేబర్ కోడ్‌ల ద్వారా కార్మిక చట్టాలను మార్చడం, విత్తన సవరణ బిల్లు, విద్యుత్ సవరణ బిల్లు, ఉపాధి హామీ చట్టం పేరు మార్పు వంటి చర్యలు ప్రజల హక్కులను కాలరాయడమేనని అన్నారు. ఈనెల 19న రాష్ట్రవ్యాప్తంగా నిరసన ధర్నాలు, వచ్చే నెలలో దేశవ్యాప్త సమ్మె నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేదలకు ఉపశమనం కలిగించిందని, అలాంటి పథకాలను దూరం చేయడం సిగ్గుచేటని అన్నారు. చట్టాలను వెనక్కి తీసుకోకపోతే ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహ, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాలరెడ్డి, ఇతర నాయకులు, రైతులు, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో సోమనాథ్ స్వాభిమాన పర్వం



**రాజన్న సిరిసిల్ల, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా అధ్యక్షుల పిలుపుమేరకు గంభీరావుపేట మండల కేంద్రంలో సోమనాథ్ స్వాభిమాన పర్వం కార్యక్రమం జరిగింది. మండల అధ్యక్షుడు కోడె రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక శివాలయంలో ఓంకార మంత్ర పఠనం, అభిషేకాలు, పూజలు, హారతులు ఘనంగా నిర్వహించారు. 1026 జనవరిలో ఘజినీ మహమ్మద్ అమర్నాథ్ ఆలయంపై దాడి చేసి కూల్చివేసిన ఘటనకు వెయ్యి సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సోమనాథ్ ఆలయం ఆటుపోట్లు ఎదుర్కొన్నప్పటికీ సగర్వంగా నిలిచి వైభవాన్ని పునరుద్ధరించుకోవడం సమిష్టి ప్రయత్నాలకు చిహ్నమని నిర్వాహకులు పేర్కొన్నారు. 1951 మే 11న అప్పటి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ సమక్షంలో ఆలయం భక్తులకు తెరవబడిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మలేష్ యాదవ్, సీనియర్ నాయకులు పత్తి స్వామి, కిషన్ రావు, డాక్టర్ సత్యనారాయణ, రమేష్, నర్సింలు, శ్రీనివాస్ చారి, పర్శ తిరుపతి, దేవేందర్ యాదవ్, ఎల్లం దేవేందర్ నాయక్, స్వామి రాజు, తిరుపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి కళాశాలలో ఆరవ రోజు ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం





**పెద్దపల్లి, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

పెద్దపల్లి జిల్లా రంగాపూర్ గ్రామంలో గాయత్రి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శీతాకాల శిబిరం ఆరో రోజు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ యువజన అవార్డు గ్రహీత కొండ రవి యాదవ్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ శిబిరాలు యువతను చెడు వైపు వెళ్లకుండా దోహదపడతాయని, స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. గ్రామంలో 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శ్రమదానం, స్వచ్ఛ భారత్ కార్యక్రమం, పెన్షన్లు, ఓటర్ సర్వే అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం.ఏ. సమద్, అధ్యాపకుడు ఖాదర్, వాలంటీర్లు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్ మరియు కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు





**పెద్దపల్లి, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

గాయత్రి విద్యానికేతన్‌లో ప్రీ--ప్రైమరీ విద్యార్థుల కోసం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ వేడుకలో గంగిరెద్దు ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని విద్యార్థులు గోదాదేవి, ఆండాళ్ అమ్మ, వెంకటేశ్వర స్వామి వేషధారణలో పాల్గొని ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ముఖ్యంగా వెంకటేశ్వర స్వామి, గోదాదేవి--ఆండాళ్ అమ్మల వేషధారణలు అందరినీ ఆకర్షించాయి. చిన్నారులు సంక్రాంతి పాటలకు నృత్య ప్రదర్శనలు ఇవ్వగా, వారికి భోగిపళ్ళు పోసి సూర్యభగవానుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలు కలగాలని ఆశీర్వదించారు. ఉపాధ్యాయులు సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## ప్రజా బాటలో విద్యుత్ అధికారులు



**పాలకుర్తి, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

విద్యుత్ వినియోగదారుల సమస్యలను క్షత్ర స్థాయిలో పరిష్కరించేందుకు బసంతనగర్ ఏఈ మానాల ప్రసాద్ ప్రజా బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాలకుర్తి మండలం పుట్నూరు గ్రామంలో శనివారం ప్రజలకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. గ్రామంలో వినియోగదారులకు అసౌకర్యం కలగకుండా 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమస్యలు ఎదురైనా స్థానిక విద్యుత్ సిబ్బందిని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1912ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట ప్రశాంత్, వార్డు సభ్యులు, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ రహీం, లైన్ ఇన్స్పెక్టర్లు బాబు, కాసుల కిరణ్, లైన్ మెన్ వరాల శ్రీనివాస్, అసిస్టెంట్ లైన్ మెన్ ప్రవీణ్, అన్‌మాండ్ సంతోష్, సతీష్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ముగిసిన ఫోటోగ్రాఫర్ల క్రికెట్ టోర్నమెంట్



**పెద్దపల్లి, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దపల్లి జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 5న ప్రారంభమైన ఫోటోగ్రాఫర్ల క్రికెట్ టోర్నమెంట్ ఐదు రోజులపాటు హెూరాహెూరీగా సాగి విజయవంతంగా ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో మంథని జట్టు ధర్మారం జట్టుపై ఘన విజయం సాధించింది. విజేతలకు 12,000 నగదు బహుమతి, ట్రోఫీ అందించగా, రన్నర్‌గా నిలిచిన ధర్మారం జట్టుకు 8,000 నగదు బహుమతి, ట్రోఫీ అందజేశారు. రెండు జట్ల సభ్యులకు ప్రత్యేక షీల్డ్‌లు కూడా అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియోగ్రాఫర్స్ సంక్షమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లడె రవి మాట్లాడుతూ, ఫోటోగ్రాఫర్లు ఫోటోగ్రఫీతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, పరస్పర కమ్యూనికేషన్ పెంపుదలకు దోహదపడతాయని అన్నారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ టోర్నమెంట్ విజయవంతం కావడానికి కృషి చేసిన దాతలు, కమిటీ సభ్యులు, అసోసియేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులు, దాతలు, అంపైర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లెర్ల ఉదయ్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఇర్ఫాన్, కోశాధికారి అల్లం సతీష్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తుమ్మ చందు, మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్వాస తిరుపతి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రఘుత్తోమ రెడ్డి, జగిత్యాల జిల్లా కోశాధికారి వంశీకృష్ణతో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, స్పాన్సర్లు, ఫోటో వీడియోగ్రాఫర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పలు విద్యాసంస్థల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు







**కరీంనగర్ సిద్దిపేట, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పలు విద్యాసంస్థల్లో ముందస్తు సంబరాలు ఘనంగా జరిగాయి. గంగాధరలోని సురభి కాన్వెంట్ హై స్కూల్‌లో విద్యార్థినీలు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని గొబ్బెమ్మలు పెట్టి, ముగ్గులు వేసి, నృత్యాలతో ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రాంగణం పూల రంగవల్లులు, చెరకు కట్టలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. వివేకానంద విద్యాలయంలో భోగి మంటలు వెలిగించి, పొంగల్ వంటకాలు చేసి, హరిదాసు--సోధమ్మ వేషధారణలతో విద్యార్థులు సందడి చేశారు. ప్రిన్సిపల్ లక్ష్మరెడ్డి తెలుగు సంప్రదాయాలను యువతకు పరిచయం చేయడం లక్ష్యమని తెలిపారు. సిద్దిపేట జిల్లా పొన్నాలలోని కింగ్ స్టన్ కాలేజీలో విద్యార్థులు ముగ్గులు, గాలిపటాల పోటీల్లో పాల్గొని ఉత్సాహాన్ని నింపారు. సంప్రదాయ వేషధారణలో విద్యార్థులు సంక్రాంతి పండుగ విశిష్టతను ప్రతిబింబించారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముందస్తు సంక్రాంతి సంబరాలను విజయవంతం చేశారు.

# జిల్లా వ్యాప్తంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు














**హుస్నాబాద్/కరీంనగర్/పెద్దపల్లి, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పలు విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ముందస్తు సంబరాలు ఘనంగా జరిగాయి. హుస్నాబాద్ పట్టణంలోని నవభారత్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో విద్యార్థులు కుటీరం, ఎద్దులబండి, గంగిరెద్దులు, హరిదాసులు, గోదాదేవి వేషధారణలతో ఆకట్టుకున్నారు. ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలు, నాటికలు, భోగి మంటలు, ఆటపాటలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. కరీంనగర్‌లోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేసి, భోగి మంటలు వెలిగించి, సాంస్కృతిక ప్రదర్శనలు, గాలిపటాల ఎగురవేతతో సందడి చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్రాంతి కొత్త సంవత్సరంలో వచ్చే మొదటి పండుగగా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. హనుమాన్ నగర్‌లోని బ్లూ బెల్స్ హై స్కూల్‌లో రంగోలీ పోటీలు నిర్వహించగా విద్యార్థులు వేసిన ముగ్గులు గ్రామీణ సంస్కృతి, ప్రకృతి ప్రేమను ప్రతిబింబించాయి. ముఖ్య అతిథి జంగా సునీత మనోహర్ రెడ్డి విద్యార్థుల్లో కళా నైపుణ్యాలు, సృజనాత్మకత పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ధన్గర్ వాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ముగ్గులు వేసి, గాలిపటాలు ఎగురవేసి, భోగి మంటలు వెలిగించారు. ప్రధానోపాధ్యాయులు జి. ప్రమోద మాట్లాడుతూ పండుగలు ప్రకృతితో మమేకమై ఉంటాయని, విద్యార్థులు ప్రకృతిని ప్రేమించి కాపాడుకోవాలని సూచించారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ స్టాఫ్ ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. విజేతలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ అభినందించారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని ముందస్తు సంక్రాంతి సంబరాలను విజయవంతం చేశారు.

## వెంకటేశ్వర ఆలయ నూతన కమిటీని అభినందించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్ రూరల్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** బద్దిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు నేడు మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బద్దిపల్లి గ్రామ వెంకటేశ్వర ఆలయ నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే కమలాకర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బద్దిపల్లి సర్పంచ్ తాండ్ర శ్రీనివాస్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, ఆలయ కమిటీ చైర్మన్ పోరెడ్డి నరేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



**రామగుండం, డిసెంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో చేరికలు జోరుగా కొనసాగుతున్నాయి. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తరువాత సతీష్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్, మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నాయకత్వంలో ప్రభుత్వ సంక్షమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని, నియోజకవర్గ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధి కోసం బీజేపీని గెలిపించండి



**జమ్మికుంట, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జమ్మికుంట పట్టణ అభివృద్ధి కోసం, ముఖ్యంగా నాయిని చెరువు రిజర్వాయర్ అభివృద్ధి కోసం బిజెపి పార్టీ ముందుండి ఉద్యమాలు చేపట్టిందని బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ తెలిపారు. నాయిని చెరువు 290 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నప్పటికీ, ప్రజలకు అహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పార్కు, వాకింగ్ ట్రాక్, బతుకమ్మ ఘాట్, చెరువులో బోటింగ్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని బిజెపి పట్టణ శాఖ కృషి చేసిందని ఆయన పేర్కొన్నారు. జమ్మికుంట, మాచినపల్లి, మోతుగూడెం ప్రాంతాలకు నీటి నిల్వ ఉండేలా చేసి వ్యవసాయానికి ఉపయోగపడేలా చేయడం లక్ష్యమని తెలిపారు. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ, అదే స్ఫూర్తితో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో నాయిని చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి, బోటింగ్ సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# మానసాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



**గన్నేరువరం, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సోమనాథ్ స్వాభిమాన పర్వం సందర్భంగా గన్నేరువరం బిజెపి మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో మానసాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం, ఆలయ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ మచ్చ మురళీకృష్ణ, సందవేని ప్రశాంత్ యాదవ్, టేకు అనిల్, బద్దం వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, బద్దం శివరెడ్డి, కాటిపెల్లి అజయ్ రెడ్డి, సన్నీ, ఆలయ ప్రధాన అర్చకులు పెండ్యాల అమర్ నాథ్ శర్మ పాల్గొన్నారు.పూజలతో ఆలయ ప్రాంగణం భక్తి వాతావరణంతో కళకళలాడింది.

# కాంగ్రెస్ నిరసనలపై బిజెపి విమర్శలు



**జగిత్యాల, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆ జీవిక మిషన్ గ్రామీణ్ అనే పేరు పెట్టడాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన ర్యాలీలు చేపట్టాలని పిలుపునివ్వడం సిగ్గుచేటని బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకై గ్రామ గ్రామాన నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని అత్యధిక సార్లు సవరించిన కాంగ్రెస్ పార్టీకి ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదని, తెలంగాణలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు ఇందిరమ్మ పేరును పెట్టడం, బస్టాండ్‌లు, గ్రామ కూడళ్లలో నిర్మించిన మరుగుదొడ్లకు కూడా నేతల పేర్లు పెట్టడం కాంగ్రెస్ పార్టీకి నైతిక హక్కు లేదని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టబద్ధంగా బిల్లు ప్రవేశపెట్టి పథకం పేరు మార్చిందని, ఉపాధి హామీ కూలీల పని దినాలను 100 నుండి 125 రోజులకు పెంచి, వేతనాలను కూడా పెంచిందని, నూటికి నూరు శాతం కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని ఆయన తెలిపారు. నకిలీ జాబ్ కార్డులు, అవినీతి నిరోధక చర్యల కోసం ఆధార్ సీడింగ్, జియో ట్యాగింగ్, డిబిటి, సోషల్ ఆడిట్ వంటి మార్పులు తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక నిరసనలు చేస్తోందని ఎద్దేవా చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, ఉపాధ్యక్షులు తుకారాం గౌడ్, కార్యదర్శి సాంబారి కళావతి, బెజ్జారపు లవన్ కుమార్, మరిపల్లి సత్యం, కొక్కు గంగాధర్, రాగిళ్ల సత్యనారాయణ, కస్తూరి సత్యం, కయితి శంకర్, దొనకల నవీన్, రాపర్తి రాజు, గాజు భాస్కర్, కొలుముల రాజుపాల్, కుమ్మరి తిరుపతి, పంచరి విజయ్, ఆముదరాజు, సిరికొండ రాజన్న, ఇట్యాల రాము, గడ్డల లక్ష్మ, కదర్ల లావణ్య, భానుప్రియ, సోమలక్ష్మ, జున్ను సంతోష్, రాధా కిషన్ రావు, ధర్మేందర్, గోపి, ముద్దం గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒడిశాలో కుప్పకూలిన చార్టర్డ్ ఫ్లైట్..

### -పలువురికి గాయాలు

**న్యూఢిల్లీ జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఒడిశాలో ప్రమాదం చోటు చేసుకుంది. రూర్కెలా వద్ద ఓ చార్టర్డ్ ఫ్లైట్ కుప్పకూలిపోయింది . ఈ నైన్ సీటర్ ఫ్లైట్ రూర్కెలా నుంచి భువనేశ్వర్ వెళ్తున్నట్లు అధికారులు తెలిపారు. అయితే, టేకాఫ్ అయిన వెంటనే ఫ్లైట్ కూలిపోయినట్లు చెప్పారు. ప్రమాద సమయంలో అందులో ఎనిమిది మంది ఉన్నారు. ఇద్దరు పైలట్లు కాగా ఆరుగురు ప్రయాణికులు. ఫ్లైట్ టేకాఫ్ అయి 10 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత ఇంజిన్ విఫలమవడంతో పంట పొలాల్లో కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఆరుగురికి గాయాలయ్యాయి.

# రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా ఫండస్ హై స్కూల్‌లో విజ్ఞాన ప్రదర్శన

**కరీంనగర్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ కాశ్మీర్ గడ్డలోని ఫండస్ హై స్కూల్‌లో విజ్ఞాన ప్రదర్శనతో పాటు 37వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకటరమణ, టూ టౌన్ సిఐ సృజన్ రెడ్డి, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, జిల్లా విద్యాధికారి అశోక్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శ్రీదేవి--చంద్రమౌళి, ఫండస్ స్కూల్ యాజమాన్యం పద్మజ--ప్రభాకర్ రెడ్డి, శశాంక్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.సబ్-డివిజనల్ పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్. వెంకట్ స్వామి రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు రోడ్డు నియమాల ప్రాముఖ్యతను వివరించారు. ఆయన రోడ్డు భద్రతా అవగాహనను విస్తృతంగా వ్యాప్తి చేయాలని విద్యార్థులను కోరారు.






అనంతరం విజ్ఞాన ప్రదర్శన పోటీలను ప్రారంభించి వినూత్న ఆలోచనలతో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల ప్రదర్శనలు, రోడ్డు సైన్ చార్ట్‌లు, సైన్స్ ఫేర్ ప్రాజెక్టులు ప్రదర్శించారు. కార్యక్రమంలో డీఈవో అశోక్ రెడ్డి, సైన్స్ ఇన్‌చార్జి జైపాల్ రెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కార్పొరేషన్ రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఫండస్ స్కూల్ చైర్‌పర్సన్ గోపు పద్మజ, డైరెక్టర్ గోపు సుశాంక్ రెడ్డి, కరాటే ఇన్‌చార్జ్ సాగర్, ఐసో టీమ్ ఇండియా ప్రతినిధులు, ఘన్‌షామ్ ఓజా, ఉపాధ్యాయులు, 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థుల్లో విజ్ఞానపరమైన ఆవిష్కరణలతో పాటు రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం ప్రత్యేకంగా నిలిచింది.

# ఘనంగా సంకల్ప యువ పురస్కారం పోస్టర్ ఆవిష్కరణ

**హుస్నాబాద్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ రూపొందించిన స్వామి వివేకానంద 163వ జయంతి మరియు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి సందర్భంగా నిర్వహించనున్న సంకల్ప యువ పురస్కారం ప్రధాన ఉత్సవానికి4 సంబంధించిన పోస్టర్‌ను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం హుస్నాబాద్ పట్టణంలో జరిగింది. రాబోయే రోజుల్లో



రవీంద్రభారతిలో ఈ అవార్డు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి జంగాపల్లి వెంకట నరసయ్య, జిల్లా గ్రంథలయ చైర్మన్ లింగమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, బొలిశెట్టి శివయ్య, జంగపల్లి ఐలయ్య, చిత్తర రవీందర్, ఇజ్జపురం అనిల్, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు మడక కృష్ణ, సంకల్ప సంస్థ ప్రతినిధులు ఎగ్గిడి వేణు, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు యువతలో సేవా భావం, దేశభక్తి, సాంస్కృతిక అవగాహన పెంపొందించడమే సంకల్ప యువ పురస్కారం లక్ష్యమని పేర్కొన్నారు.

# సిఐటియు మండల కన్వీనర్‌గా గట్టు సతీష్

**మానకొండూర్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మానకొండూర్ మండల సిఐటియు అనుబంధ యూనియన్ల జనరల్ బాడీ సమావేశం వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో జిల్లా కమిటీ సభ్యుడు సిహెచ్. భద్రయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల రమేష్ మాట్లాడుతూ నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు. మండల పరిధిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, గ్రామీణ నేపథ్య కార్మిక సంఘాల ఏర్పాటు కోసం క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. కార్మికుల పని ప్రదేశాల్లో సిఐటియు నిర్మాణాన్ని పటిష్టం చేయాలని మండల కమిటీ సభ్యులను



కోరారు.కేంద్ర ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా ప్రజల హక్కులను కాలరాయడమే కాకుండా కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇచ్చి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేతుల్లోకి అప్పగించిందని ఆయన విమర్శించారు. లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ చట్టం, విత్తన బిల్లు, భీమా రంగంలో 100% విదేశీ పెట్టుబడులు వంటి చట్టాలకు వ్యతిరేకంగా సిఐటియు దశలవారీగా ఆందోళనలు చేపడుతోందని తెలిపారు. ఈ నెల 19న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.నూతన మండల కమిటీలో కన్వీనర్‌గా గట్టు సతీష్, సభ్యులుగా నెల్లి కనకయ్య, మల్లేశం, చౌదరి సంపత్, లక్ష్మ, సుమలత, సరోజన, మంజుల, చెలికాని శ్రీనివాస్, పిట్టల సంపత్, వెంకట స్వామి, గాజర్ల రాజు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, పున్నం రవి, కమిటీ సభ్యులు కాల్వ సారిక, కొంద్ర రోజా, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు

**కరీంనగర్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో వైశ్య భవన్‌లో ముత్యాల ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని అనుబంధ సంఘాల సమన్వయంతో నిర్వహించిన ఈ పోటీల్లో 113 మంది ఆర్యవైశ్య సోదరీమణులు, యువతులు, పిల్లలు పాల్గొని రంగురంగుల ముగ్గులతో సంస్కృతి, సంప్రదాయాన్ని ప్రతిబింబించారు.అధ్యక్షుడు చిదుర సురేష్, కోఆర్డినేటర్ నల్లమాచు చంద్రశేఖర్ మాట్లాడుతూ భావితరాలకు మన సంప్రదాయాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిదని తెలిపారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కన్న కృష్ణ, జిల్లా ఆవోపా అధ్యక్షుడు కొమురవెల్లి వెంకటేశం, వాసవి కన్యాకాపరమేశ్వరి దేవాలయ చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రథమ స్థానం విజేతకు 6000, ద్వితీయ స్థానం వారికి 4000, తృతీయ స్థానం వారికి 2000 రూపాయల నగదు బహుమతులు అందజేశారు. కన్సొలేషన్ ప్రైజులు, పార్టిసిపేషన్ గిఫ్టులు కూడా అందించగా, వచ్చిన 300 మందికి విందు భోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వైశ్య సేవా కేంద్రం డైరెక్టర్లు, జిల్లా మరియు పట్టణ ఆర్యవైశ్య మహాసభ, యువజన సంఘం, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గౌరవెల్లి ప్రాజెక్ట్ కుడి కాలువ పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ నియోజకవర్గం, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



అక్కన్నపేట గౌరవెల్లి ప్రాజెక్ట్ కుడి కాలువను మంత్రి పొన్నం ప్రభాకర్ బైక్‌పై 16.5 కిలోమీటర్ల మేర పరిశీలించారు. గౌరవెల్లి నుండి మల్లారం వరకు ఈ కాలువను ఈఈ రాములు, అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. కాలువ నిర్మాణం పూర్తయినప్పటికీ కొన్ని చోట్ల అడ్డంకులు, పలు గ్రామాలకు అవసరమైన బ్రిడ్జిలు ఇంకా నిర్మించాల్సి ఉందని గుర్తించారు. చెట్ల పొదలను తొలగించడం, మరమ్మత్తులు చేయడం వంటి అంశాలపై అధికారులకు మంత్రి సూచనలు చేశారు. కాలువలు పూర్తయితే వేలాది ఎకరాలు సస్యశ్యామలం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.2010--11లో నిర్మాణం ప్రారంభమైన కుడి కాలువ 16.5 కిలోమీటర్ల పొడవున సాగింది. ఎడమ కాలువ 15 కిలోమీటర్ల మేర కోహెడ, చిగురు మామిడి వరకు పూర్తయింది. కానీ కొన్ని చోట్ల చిన్న బ్రిడ్జిలు నిర్మించాల్సి ఉంది. మొత్తం నియోజకవర్గంలో 1200 ఎకరాల భూసేకరణ జరగాల్సి ఉంది, దీనికి 250 కోట్ల నిధులు అవసరమని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి సహకారంతో ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్రాజెక్ట్ పూర్తయితే కాలువల ద్వారా 57 వేల ఎకరాలు, గండిపల్లి ద్వారా 14 వేల ఎకరాలు, ట్యాంకులు నింపితే 35 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని వివరించారు.ప్రాజెక్ట్ ట్రయల్ రన్ జరిగినప్పటికీ కాలువల నుండి నీరు రాలేదని, భూసేకరణ పూర్తయిన వెంటనే కాలువల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# ఘనంగా సీఎం కప్ టార్చ్ ర్యాలీ



**కరీంనగర్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సీఎం కప్ టార్చ్ ర్యాలీని జనవరి 9న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి ప్రారంభించారు. మొదటి రోజు ర్యాలీ కరీంనగర్ రూరల్, నగునూర్, చొప్పదండి, రామడుగు, గంగాధర, కొత్తపల్లి, గన్నేరువరం, చిగురుమామిడి, సైదాపురం మండలాలు మరియు మున్సిపాలిటీలలో నిర్వహించబడింది.రెండవ రోజు తిమ్మాపూర్, మనకొండూరు, తాడికల్, శంకరపట్నం, తోకపల్లి, హుజురాబాద్, ఇల్లందకుంట, జమ్మికుంట, విణవంక మండలాలు మరియు మున్సిపాలిటీల మీదుగా ర్యాలీ కరీంనగర్ చేరుకుంది.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సర్పంచులు, ఉపసర్పంచులు, శాఖాధికారులు, రాజకీయ నాయకులు, గ్రామ ప్రజలు, కోచ్‌లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్ ఈ వివరాలను వెల్లడించారు.

# రెడ్డి సంక్షమ సంఘ భవనాని ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నగరంలోని సప్తగిరి కాలనీ శివాలయం ప్రక్కన నిర్మించిన రెడ్డి సంక్షమ సంఘ భవనం ప్రారంభోత్సవం 12వ తేదీన జరగనుంది. ఈ సందర్భంగా సంఘ బాధ్యులు మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను వారి నివాసంలో కలిసి ఆహ్వానించారు. పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు.సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో గంగుల కమలాకర్ సహకారంతో రెండు గంటల స్థలాన్ని కేటాయించి, 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడంతో భవన నిర్మాణం పూర్తయిందని తెలిపారు. ఆయన చేసిన విశేష కృషికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షమ సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

# చైనీస్ మాంజాపై కఠిన చర్యలు



**కరీంనగర్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సంక్రాంతి పండుగ సందర్భంగా నిషేధిత చైనీస్ మాంజా విక్రయాలు, నిల్వ, వినియోగంపై కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కఠిన ఆంక్షలు విధించింది. కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ మాట్లాడుతూ, పర్యావరణానికి, ప్రాణకోటికి ముప్పుగా మారిన చైనీస్ మాంజాపై పూర్తిస్థాయి నిషేధం అమలులో ఉందని తెలిపారు.పదునైన నైలాన్ దారం వల్ల పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర గాయాలపాలవుతున్నారని, పక్షులు, మూగజీవాల ప్రాణాలకు ఇది పెనుముప్పుగా మారిందని ఆయన పేర్కొన్నారు. చైనీస్ మాంజా అమ్మకాలను అరికట్టేందుకు ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను రంగంలోకి దింపి, షాపులు, గోదాములపై నిరంతరం నిఘా ఉంచుతున్నామని తెలిపారు. నిబంధనలను అతిక్రమించి చైనీస్ మాంజా తయారు చేసినా, విక్రయించినా, నిల్వ ఉంచినా కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పతంగులు ఎగరేసేందుకు కేవలం సాధారణ కాటన్ దారాలను మాత్రమే వాడాలని, విద్యుత్ లైన్ల దగ్గర, రద్దీ రోడ్లపై, జనసమ్మర్థం ఉన్న ప్రాంతాల్లో పతంగులు ఎగరేయవద్దని సూచించారు.మీ పరిసరాల్లో ఎవరైనా చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. సంక్రాంతి పండుగను ఎటువంటి ప్రమాదాలు లేకుండా సురక్షతంగా జరుపుకోవాలని కమిషనర్ గౌష్ ఆలం పిలుపునిచ్చారు.

# పట్టణ అభివృద్ధి కోసం బీజేపీని గెలిపించండి



**హుస్నాబాద్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుస్నాబాద్ పట్టణంలోని వైశ్యభవనలో బీజేపీ మున్సిపల్ ఎన్నికల సమావేశం జరిగింది. పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి (జేఎస్ఆర్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిల్‌పై బీజేపీ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ఒక్క సైనికుడిలా పని చేసి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో హుస్నాబాద్ పట్టణాన్ని మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దామని, కేంద్ర ప్రభుత్వ నిధులతోనే పట్టణాల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. మున్సిపల్ పీఠం బీజేపీకి వస్తే హుస్నాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, వేల్పుల నాగార్జున్, ప్రధాన కార్యదర్శి గాదాసు రాంప్రసాద్, కార్యదర్శులు వడ్డెపల్లి లక్ష్మయ్య, అకోజు అరుణ్ కుమార్, బొప్పిశెట్టి సాయిరామ్, కోశాధికారి బుర్ర రాజు, శక్తి కేంద్ర ఇంచార్జి నారోజు నరేష్, సీనియర్ నాయకులు అడేపు లక్ష్మ నారాయణ, బొనగిరి రవి, తోట సమ్మయ్య, కాయిత అరుణ్ రెడ్డి, వరియోగుల అనంతస్వామి, కాదాసు నర్సయ్య, ఇల్లందుల తిరుపతి, వేముల వెంకటరమణ, పోగుల శేఖర్, దొంతరబోయిన సాంబరాజు, దాసరి లక్ష్మణ్, దొంతరబోయిన సంతోష్, నాగరాజు, బాలయ్య, సావుల అక్షయ్, స్వామి, చెల్పూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాశక్తి ఆలయంలో బీజేపీ శ్రేణుల పూజలు



**కరీంనగర్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ పట్టణంలోని శ్రీ మహాశక్తి ఆలయంలో బీజేపీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ భారతదేశ సాంస్కృతిక చిహ్నమైన సోమనాథ్ ఆలయం వెయ్యి సంవత్సరాల క్రితం ఎదుర్కొన్న దండయాత్రను గుర్తు చేసుకున్నారు. దేశవ్యాప్తంగా శివాలయాల్లో అభిషేకాలు చేయాలని పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. సోమనాథ్ ఆలయం చరిత్రలో జరిగిన దాడులు భారతీయుల విశ్వాసాన్ని దెబ్బతీయలేకపోయాయని, పైగా దేశ సాంస్కృతిక ఐక్యతను మరింత బలోపేతం చేశాయని వారు పేర్కొన్నారు. ఆలయ పునర్నిర్మాణానికి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆలయ అభివృద్ధికి కంకణబద్ధులై ఉండటం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ కార్పొరేటర్ బండ సుమరమణారెడ్డి, నేతలు ప్రసన్నా రెడ్డి, సిద్ది సంపత్, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ ఫారెస్ట్ పార్క్ శంకుస్థాపన



**హుస్నాబాద్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుస్నాబాద్ పట్టణంలో అర్బన్ ఫారెస్ట్ పార్క్ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్‌ను బలవంతంగా సిద్దిపేట జిల్లాలో కలిపారని, కానీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇది కరీంనగర్ జిల్లాలో ఉండాలని రీటరేటెడ్ చేశారు. అప్పటి పీసీసీ హెూదాలో ముఖ్యమంత్రి అంబేద్కర్ సర్కిల్ వద్ద హుస్నాబాద్‌ను కరీంనగర్‌లో కలుపుతామని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేసి, స్థానిక శాసన సభ్యుడిగా ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. భవిష్యత్తులో సరిహద్దుల మార్పులు, జిల్లాల పునర్వ్యవస్థీకరణ శాస్త్రీయ పద్ధతిలో జరిగితే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా హుస్నాబాద్‌ను కరీంనగర్ జిల్లాలో కలపడం తథ్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

# కరీంనగర్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జిగా వెలిచాల రాజేందర్ రావు




**కరీంనగర్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా వెలిచాల రాజేందర్ రావు నియమితులయ్యారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్ష నటరాజన్ సూచనల మేరకు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ కరీంనగర్ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడమే తన లక్ష్యమని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ జెండా ఎగరవేయడానికి కష్టపడతానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పార్టీ పెద్దలు తనపై నమ్మకం ఉంచారని, ఆ బాధ్యతను నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు స్థానిక నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తానని రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. ఆయన నియామకంతో కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు.కరీంనగర్ కాంగ్రెస్‌లో కొత్త ఉత్సాహం నెలకొన్నదని, రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలపడుతుందని నేతలు పేర్కొన్నారు.

# స్వామి వివేకానంద యువతకు ఆదర్శం




**కరీంనగర్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: స్వామి వివేకానంద యువతకు ఆదర్శమని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. జనవరి 12న తెలంగాణ యువజన సమితి ఆధ్వర్యంలో జరగనున్న వివేకానంద జయంతి ఉత్సవాల పోస్టర్ను ఆయన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ యువత దేశానికి వెన్నెముక అని, స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగితే సాధించలేనిది ఏమీ లేదని పేర్కొన్నారు. తెలంగాణ యువజన సమితి జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ఉత్తమ యువజన అవార్డు గ్రహీత సత్తినేని శ్రీనివాస్ మాట్లాడుతూ జనవరి 12న జ్యోతి నగర్ శివా థియేటర్ వద్ద వివేకానంద కాంస్య విగ్రహం ముందు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి, సామాజిక సేవలో విశిష్ట సేవలు అందించిన యువతకు యువసేవ పురస్కార్--2026 అవార్డులు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాజరుకానున్నారు.జిల్లా యువసేవ పురస్కార్ అవార్డు కమిటీ చైర్మన్ చల్ల హరి శంకర్, జిల్లా కన్వీనర్ వొడ్నాల రాజు, ఉపాధ్యక్షులు జక్కని సాయిరాం, పటేల్ సుధీర్ రెడ్డి, గంగాధర చందు, బొంకూరి మోహన్, అన్వేష్, మహేందర్, సుస్మిత, కిరణ్ మయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నల్లవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ దేరంగుల రాజు జన్మదిన వేడుకలు






**యాచారం ,జనవరి 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్**
నల్లవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ దేరంగుల రాజు జన్మదిన నాయకులు కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ దేరంగుల రాజు జన్మదిన వేడుకల్లో గోడకొండ్ల గ్రామ సర్పంచ్ కాశగోని వెంకటయ్య పాల్గొని పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొని పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

# చైనా, పాక్ కు చెక్....కొత్త నేవీ బేస్ ఏర్పాటు చేయనున్న ఇండియన్ నేవీ..

**న్యూఢిల్లీ -జనవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మరో నేవీ బేస్ (నౌకాదళ స్థావరం) ఏర్పాటు చేసేందుకు భారత నౌకాదళం సిద్ధమైంది. పొరుగునే ఉండి, ప్రమాదకరంగా మారుతున్న చైనా, పాకిస్తాన్, బంగ్లాదేశ్ కు చెక్ పెట్టే ఉద్దేశంతో కొత్త నేవీ బేస్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. పశ్చిమ బెంగాల్ తీరం, బంగాళాఖాతంలోని, హల్దియాలో కొత్త నేవీ బేస్ ఏర్పాటు చేయాలని ఇండియన్ నేవీ భావిస్తోంది. ఇక్కడ స్వల్ప స్థాయి యుద్ధ నౌకల్ని మోహరించనుంది.దీని ద్వారా భారత తీర రక్షణ దళం మరింత బలపడనుంది. కొత్తగా ఏర్పాటు కానున్న నేవీ బేస్.. ఇప్పటికే అక్కడ ఉన్న డాక్ కాంప్లెక్స్ కు ఉపయోగపడుతుంది. అది కూడా



తక్కువ స్థాయి నిర్మాణాలు, నౌకల ద్వారా త్వరగా సేవలందించేందుకు వీలవుతుంది. ఇక్కడ ఫాస్ట్ ఇంటర్ సెప్టార్ క్రాఫ్ట్, 300 టన్నుల న్యూ వాటర్ జెట్ ఫాస్ట్ అటాక్ క్రాఫ్ట్ వంటివి నిలిపేందుకు వీలుంటుంది. 40-50 నాట్ల వేగంతో వచ్చే నౌకల్ని కూడా నిలిపి ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తారు. అలాగే, ఆధునిక గన్స్, ఆయుధాలు ఉంచేందుకు అవకాశం ఉంది. ఇటీవలి కాలంలో హిందూ మహా సముద్రం, బంగాళాఖాతంలో చైనా నేవీ దూకుడు చర్యలకు దిగుతోంది. అలాగే బంగ్లాదేశ్ నుంచి అక్రమ చొరబాట్లు కూడా జరుగుతున్నాయి. దీంతో సముద్ర జలాల్లో ట్రాఫిక్ పెరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త బేస్ భారత నౌకదళానికి అదనపు బలంగా మారుతుంది. ఇక్కడ వంద మంది వరకు నేవీ ఆఫీసర్లు, నావికా సిబ్బంది పని చేస్తారు. ఇది కోల్ కతాకు దాదాపు 100 కిలోమీటర్ల దూరంలో ఉంది.

## కరాటేతో ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇల్లంద కాకతీయ స్కూల్ లో ఆట్టహాసంగా ప్రారంభమైన కరాటే పోటీలు**





**వర్ధన్నపేట, జనవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కరాటేతో ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని కాకతీయ పాఠశాలలో ఇంటర్ లెవల్ 3 వ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను చాలా అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా విచ్చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు కాకతీయ స్కూల్ కరస్పాండెంట్ గొడిశాల శ్రీనివాస్ ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా గొడిశాల రామ్ సాయి జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని రెండు నిమిషాలు మౌనం పాటించి అనంతరం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ అమ్మాయిలు తమను తాము రక్షంచుకోవడానికి కరాటే ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.కరాటేలో శిక్షణ పొందడం వల్ల ధ్యానం, యోగ, ప్రాణాయామం వంటి అంశాల్లో ప్రభావితమై సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చని వివరించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించడం వల్ల వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అలాగే పిల్లలకు ఉద్యోగాల్లో క్రీడా కోటలో రిజర్వేషన్ లభిస్తుందని తెలిపారు. విద్యార్థి దశనుంచే చదువుతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహించే విధంగా తల్లిదండ్రులు సహకరించాలని అప్పుడే విద్యార్థులు మానసిక, శారీరకద్రఢత్వాన్ని పెంచుతుందని విద్యార్థుల అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని మంత్రి అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య, ఉప సర్పంచ్ బొచ్చు జ్యోతి యాదగిరి, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ సర్పంచ్ సుంకరి సాంబయ్య, మండల పార్టీ అధ్యక్షలు తుళ్ల కుమారస్వామి, వార్డు సభ్యులు, గ్రామపుర ప్రముఖులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హిజాబ్ ధరించిన వారికి నగలు విక్రయించం : ఉత్తరప్రదేశ్

**లక్నో : -జనవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఉత్తరప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వంలో మైనారిటీలపై అణిచివేత తీవ్రమౌతోంది. ఆధ్యాత్మిక వాతావరణం, పవిత్రత, భద్రతా ఇలా పలు కారణాలతో ముస్లింలపై వివక్షను చూపుతోంది. తాజాగా బురా?, హిజాబ్, వలి ధరించిన మహిళలకు నగలు విక్రయించబోమని వారణాసిలో ఒక ప్రకటన వెలువడింది. భద్రతా కారణాల రిత్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్థానిక జ్యుయలర్స్ అసోసియేషన్ (యుపిజెఎ) శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. అనేక జిల్లాల్లో జరిగిన దొంగతనం, దోపిడీ మరియు మోసాల ఘటనలను దృష్టిలో ఉంచుకుని ముఖాలను కప్పుకున్న వినియోగదారులకు తాము నగలను విక్రయించకూడదని నిర్ణయించుకున్నామని యుపిజెఎ జిల్లా అధ్యక్షుడు కమల్ సింగ్ పేర్కొన్నారు. బురా?, హెల్మెట్, వలి ధరించి షాపులోకి ప్రవేశించడం నిషేధించబడిందని షాపుల ముందు పోస్టర్లు కూడా అంటించామని




అన్నారు. ఝాన్సీతో సహా రాష్ట్రంలోని అనేక జిల్లాల్లోని ఆభరణాల దుకాణాల ఎదుట ఇటువంటి పోస్టర్లు అంటించినట్లు యుపిజెకె మరో అధ్యక్షుడు సత్యనారాయణ్ సేథ్ పేర్కొన్నారు. వారణాసిలో వేలాది షాపులు ఉన్నాయని, ప్రజలు ముఖాలను కప్పుకోవడంతో సమస్య ఎదురవుతుందని అన్నారు. ఏ మతాన్ని వ్యతిరేకించడం లేదని, అయితే నగల వ్యాపారుల భద్రత కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ముస్లిం వినియోగదారులు బురా? ధరించి రావచ్చని,అయితే దుకాణంలోకి ప్రవేశించే ముందు బురా?ను తీసేయాల్సిందేనని అన్నారు. ఈనిర్ణయంపై పలువురు ముస్లింలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ముస్లిం మహిళలను అవమానించడమేనని మండిపడుతున్నారు. రామ మందిరానికి 15కిలోమీటర్ల పరిధిలో మాంసాహారం డెలివరీని నిషేధిస్తున్నట్లు అయోధ్య యంత్రాంగం శుక్రవారం ప్రకటించింది. 'పంచకోశి పరిక్రమ' ప్రాంతాల్లో డెలివరీ ప్లాట్‌ఫామ్స్ అధికంగా మాంసాహారాన్ని డెలివరీ చేస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో ఈనిర్ణయం తీసుకున్నామని పేర్కొంది. అయోధ్య మరియు ఫైజాబాద్‌లను కలిపే 14 కి.మీ రామ్‌పథ్ మార్గంలో మద్యం, మాంసం అమ్మకాలను నిషేధించాలని అయోధ్య మునిసిపల్ కార్పొరేషన్ 2025 మేలో నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.

# మెరికాతో కలిసేది లేదు..

## గ్రీన్ ల్యాండ్ పార్లమెంట్ తీర్మానం


**న్యూఢిల్లీ జనవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** అమెరికా ప్రభుత్వానికి లొంగిపోయేది లేదని, ఆ దేశంతో తాము కలవబోమని గ్రీన్ ల్యాండ్ పార్లమెంట్ తీర్మానం చేసింది. ఈ మేరకు పార్లమెంట్ లోని అన్ని పార్టీలు కలిసి శుక్రవారం నిర్ణయం తీసుకున్నాయి. ఆర్కిటిక్ ద్వీప దేశమైన గ్రీన్ ల్యాండ్ ను స్వాధీనం చేసుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన కూడా చేశాడు. సైనిక చర్య లేదా ఆ దేశాన్ని కొనుగోలు చేయడం ద్వారానైనా గ్రీన్ ల్యాండ్ ను స్వాధీనం చేసుకునే అంశాన్ని పరిశీలిస్తున్నామని ట్రంప్



ప్రకటించాడు.అవసరమైతే ఒక్కో పౌరుడికి రూ.1,00,000 డాలర్లు ఇచ్చేందుకు కూడా సిద్ధమని చెప్పాడు. తమ పొరుగు దేశం చైనా లేదా రష్యా కావడం ఇష్టం లేదన్నాడు. తమ చర్య అక్కడి ప్రజలకు నచ్చినా.. నచ్చకపోయినా తాము అనుకున్నది చేస్తామని ట్రంప్ వ్యాఖ్యానించాడు. అయితే, ట్రంప్ నిర్ణయంపై నాటో దేశాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. గ్రీన్ ల్యాండ్ సార్వభౌమత్వానికి మద్దతుగా స్పందించాయి. ఇదే సమయంలో గ్రీన్ ల్యాండ్ కూడా స్పందించింది. పార్లమెంట్లో సమావేశమైన అన్ని పార్టీలు అమెరికా నిర్ణయానికి వ్యతిరేకంగా తీర్మానం చేశాయి. తాము అమెరికన్లుగా ఉండాలనుకోవడం లేదని, గ్రీన్ ల్యాండర్లుగానే ఉండాలనుకుంటున్నామని ప్రజా ప్రతినిధులు ప్రకటించారు. అదే సమయంలో డెన్మార్క్ కంట్రోల్ లో కూడా ఉండాలని కోరుకోవట్లేదన్నారు. "మేం అమెరికన్లుగానో, డేన్స్ గానో ఉండాలనుకోవడం లేదు. గ్రీన్ ల్యాండర్లుగానే ఉండాలనుకుంటున్నాం. గ్రీన్ ల్యాండ్ భవిష్యత్తును నిర్ణయించేది మా దేశ పౌరులే" అని అక్కడి పార్లమెంట్ తీర్మానం చేసింది. మరోవైపు గ్రీన్ ల్యాండ్ ను స్వాధీనం చేసుకునేందుకు ఏ దారినైనా ఎంచుకునేందుకు సిద్ధమని అమెరికా ప్రకటించింది.


# బాలికపై సామూహిక అత్యాచారం..

**- 8 మంది యువకులు అరెస్ట్**



**అహ్మదాబాద్: జనవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఒక బాలికపై 8 మంది యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. బాలిక, ఆమె కుటుంబానికి తెలిసిన నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. గుజరాత్‌లోని నవసారి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. వాన్స్‌డా నగర పరిధిలోని గ్రామానికి చెందిన 15 ఏళ్ల బాలిక జనవరి 7న రాత్రి 10.30 గంటల సమయంలో కాలకృత్యాల కోసం ఇంటి నుంచి బయటకు వెళ్లింది. కాగా, బైక్‌పై వెళ్తున్న ముగ్గురు యువకులు ఆ బాలికను చూశారు. బాలికతో పాటు ఆమె కుటుంబానికి తెలిసిన ఆ ముగ్గురు ఆమెను కిడ్నాప్ చేశారు. రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక ఇంటికి తీసుకెళ్లారు. అక్కడ మరో ఐదుగురు యువకులు ఉన్నారు. ఎనిమిది మంది కలిసి ఆ బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. మరోవైపు బయటకు వెళ్లిన బాలిక ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆమె కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. ఆమె కోసం అంతటా వెతికారు. గురువారం ఉదయం ఇంటికి తిరిగి వచ్చిన ఆ బాలిక జరిగిన సంగతి చెప్పింది. దీంతో ఆమె కుటుంబం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కాగా, పోక్సో చట్టంతో పాటు పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులైన ఎనిమిది మంది యువకులను అరెస్ట్ చేశారు. నిందితుల్లో ఏడుగురు 20-20 ఏళ్ల వయస్సున్న వారని, ఒకరు మైనర్ బాలుడని పోలీస్ అధికారి వెల్లడించారు.

## గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకుంటాం



**వాషింగ్టన్ జనవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి హెచ్చరించారు. చైనా, రష్యాలను నిరోధించాలంటే గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకోవాల్సిందేనని పేర్కొన్నారు. వైట్‌హౌస్‌లో శుక్రవారం ఆయిల్ కంపెనీల సిఇఒలతో జరిగిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గ్రీన్‌ల్యాండ్‌కి నచ్చినా, నచ్చకపోయినా తాము స్వాధీనం చేసుకుని తీరతామని స్పష్టం చేశారు. లేకుంటే భవిష్యత్తులో రష్యా లేదా చైనా గ్రీన్‌ల్యాండ్‌ని స్వాధీనం చేసుకునే అవకాశం ఉందని అన్నారు. రష్యా, చైనాలు అమెరికాకు పొరుగుదేశాలుగా ఉండకూడదని అన్నారు. 1951 ఒప్పందం ప్రకారం.. ఆ ద్వీపంలో ఇప్పటికే సైనిక స్థావరం ఉన్నప్పటికీ, అమెరికా గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకోవాల్సిందేనని అన్నారు. ఇటువంటి ఒప్పందాలు ఆ దేశ రక్షణకు హామీ ఇవ్వబోవని అన్నారు.గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికా నియంత్రణలోకి తీసుకువచ్చేందుకు వివిధ ప్రణాళికలపై ట్రంప్, వైట్ హౌస్ అధికారుల మధ్య చర్చలు జరిగినట్లు సమాచారం. డెన్మార్క్ నుండి విడిపోయి అమెరికాలో భాగస్వామ్యమయ్యేలా గ్రీన్‌ల్యాండ్ ప్రజలపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు మిలటరీని వినియోగించడం లేదా ఒకేసారి చెల్లింపులు చేయడం వంటివి చేపట్టాలని అమెరికా భావిస్తోంది.

## సరిహద్దుల్లో చైనా మహిళ అరెస్ట్

**అక్రమంగా ప్రవేశించేందుకు యత్నం**



**న్యూఢిల్లీ -జనవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు యత్నించిన ఓ చైనా మహిళ అరెస్ట్ అయ్యారు. ఆమెను ఉత్తర్‌ప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ జిల్లా ఇండో-నేపాల్ సరిహద్దు ప్రాంతంలో సశస్త్ర సీమా బల్ బలగాలు అదుపులోకి తీసుకున్నాయని ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. సదరు మహిళల వద్ద ఉన్న డాక్యుమెంట్ల ఆధారంగా ఆమె పేరు హువాజియా జీ అని, ఆమెను చైనా దేశీయురాలిగా గుర్తించినట్టు నౌతన్వా స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు. సరైన వీసా, పాస్‌పోర్టులు లేకుండానే హువాజియా ఇండియాలోకి చొరబడేందుకు ప్రయత్నించిందనీ. అందుకే ఆమెను అదుపులోకి తీసుకున్నామని వెల్లడించారు. అయితే.. హువాజియా స్వస్థలం వివరాలు సహా ఆమె భారత పర్యటనకు గల ఉద్దేశమేంటో తెలుసుకునే దిశగా దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఆయన చెప్పారు.